APTEL/25/A3189

జ్ఞాన అఖండ సూర్య పత్రిక

AKHANDASOORYA.COM

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జిల్లాల వారీగా ప్రధాన నగరాలు, పట్టణాల్లో అఖండ సూర్య పత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను

సెల్ నెం.: 98491 37981
94419 81222

గుంటూరు | సంపుటి : 1 | సంచిక : 83 | ఎడిటర్ : శివయ్య వంగపాటి | మంగళవారం 27-1-2026 | పేజీలు : 8 | వెల : 3/-

# అనకాపల్లి ఉపమాక ఆలయాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తాం



అనకాపల్లి జిల్లా, (జనవరి 26) : జిల్లాలోని ఉపమాక ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. ఈ మేరకు సోమవారం ఉపమాక

మిగతా 2లో...

# స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృషి

- 10 సూత్రాల ఆధారంగా కూటమి ప్రభుత్వం అడుగులు
- సాంకేతికత పాలన కొత్త పుంతలు తొక్కుతోంది
- ప్రజలకు మరితం చేరువగా ప్రభుత్వ సేవలు
- సామాజి పెన్షన్లు, 3 సిటిండర్లతో పేదలకు అండ
- రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనపై ప్రభుత్వం దృష్టి



అమరావతి, (జనవరి 26) : స్వర్ణాంధ్ర- 2047 లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ వెల్లడించారు. 10 సూత్రాల ఆధారంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. సోమవారం రాజధాని అమరావతిలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ.. జీరో పావర్టీ, ఎన్టీఆర్ భరోసా ద్వారా పెన్షన్ అందించి పేదలకు అండగా ఏపీ ప్రభుత్వం ఉంటుందని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో సాంకేతికత పాలన కొత్త పుంతలు తొక్కుతోందన్నారు. సేవలను వేగవంతంగా,

2లో

# పాలనలో టెక్నాలజీ వినియోగం పెంచాలి

- డేటా ఆధారిత పాలనే లక్ష్యం.. ఆర్టీజీఎస్‌పై సీఎం సమీక్ష
- 2026ను 'టెక్నాలజీ డ్రివెన్ డిసిషన్ మేకింగ్ ఇయర్'గా మార్చాలని పిలుపు
- ప్రభుత్వ సేవల్లో కృత్రిమ మేధ వినియోగం పెంచాలని సీఎం ఆదేశం
- 'మన మిత్ర' ద్వారా ఇప్పటివరకు 1.43 కోట్ల మందికి సేవలు



(జనవరి 26) : పాలనలో సాంకేతికతను విస్తృతంగా ఉపయోగించి, క్షేత్రస్థాయి ఉద్యోగులపై పని భారాన్ని తగ్గించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. డేటా ఆధారిత పాలనపై మరింత దృష్టి సారిస్తామని, 2026వ సంవత్సరాన్ని 'టెక్నాలజీ డ్రివెన్ డిసిషన్ మేకింగ్ ఇయర్'గా మార్చాలని ఆయన ఆకాంక్షించారు. అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో ఆర్టీజీఎస్‌పై వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... సామర్థ్యం లేని ఉద్యోగులకు సరైన శిక్షణ ఇచ్చి, వారి పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తే మెరుగైన

2లో

# భరాత్‌కు ప్రపంచదేశాల శుభాకాంక్షలు

- చైనా, రష్యా, అమెరికా తదితర దేశాల సందేశాలు

న్యూఢిల్లీ, (జనవరి 26) : భారత 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రపంచ దేశాల నుంచి శుభాకాంక్షల సందేశాలు వెల్లువెత్తుతున్నాయి. చైనా, రష్యా, అమెరికా, ఫ్రాన్స్, ఈయూ, ఇరాన్, నేపాల్, ఆస్ట్రేలియా, భూటాన్ మొదలైన దేశాల నుంచి సందేశాలు అందాయి. భారత్‌తో బంధాన్ని మరింత బలోపేతం చేసుకొంటామని ఈసందర్భంగా ఆయా దేశాధినేతలు, మంత్రులు పేర్కొన్నారు. 'భారత్ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. చైనా, భారత్ ఎప్పటికీ మంచి పొరుగువారిగా, స్నేహితులుగా ఉంటాయి. ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలను, సహకారాన్ని బలోపేతం చేసుకోవాలని ఎదురుచూస్తున్నట్లు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్

మిగతా 2లో...

## ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

- ముర్ము, మోడీల సందేశం

న్యూఢిల్లీ, (జనవరి 26) : భారత 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్‌లో దేశ ప్రజలకు సందేశమిచ్చారు. 'మీ అందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. మీ జీవితం.. ఆనందం, శాంతి, భద్రత, సామరస్యంతో నిండి ఉంటుందని నేను గట్టిగా నమ్ముతున్నాను' అని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన తన సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్‌లో




ఒక సందేశం పోస్ట్ చేశారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా వికసిత్ భారత్‌ను నిర్మించాలనే మన సమష్టి సంకల్పంలో కొత్త శక్తిని, ఉత్సాహాన్ని అందించాలని ఆకాంక్షించారు మోదీ. గణతంత్ర దినోత్సవం మన స్వేచ్ఛ, రాజ్యాంగం, ప్రజాస్వామ్య విలువలకు శక్తిమంతమైన చిహ్నామని ప్రధాని తెలిపారు. ఈ పండుగ

2లో

# అంతరిక్ష కేంద్రంలో పరిశోధనలు

- శుభాంశు శుక్లాకు అశోకచక్ర ప్రదానం



న్యూఢిల్లీ, (జనవరి 26) : అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోని అడుగుపెట్టిన తొలి భారతీయుడు గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ అత్యున్నత శౌర్య పురస్కారం అశోక చక్రతో గౌరవించారు. దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగిన గణతంత్ర దినోత్సవంలో కెప్టెన్ శుభాన్షు శుక్లాకు ఆమె ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లేందుకు యాక్సియమ్-4 మిషన్ చేపట్టిన సమయంలో గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా అసాధారణ ధైర్యంతో పాటు ఆయన సంకల్పానికి గౌరవంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సత్కరించారు.

2లో

# ఆప్యాయంగా మాట్లాడుకున్న నారా లోకేశ్, బొత్స సత్యనారాయణ

- 'ఎట్ హోం' కార్యక్రమాన్ని నిర్వహించిన గవర్నర్ అబ్దుల్ నజీర్
- హాజరైన సీఎం, డిప్యూటీ సీఎం, పలువురు నేతలు



విజయవాడ (జనవరి 26) : గణతంత్ర దినోత్సవం సందర్భంగా విజయవాడలోని లోక్ భవన్ లో గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ 'ఎట్ హోం' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌తో పాటు కూటమి ప్రభుత్వ నేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వైసీపీ నేత బొత్స సత్యనారాయణ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆసక్తికరమైన సన్నివేశం చోటుచేసుకుంది. నారా లోకేశ్, బొత్స సత్యనారాయణ మధ్య సరదా సంభాషణ జరిగింది. రాజకీయాలకు అతీతంగా ఇద్దరూ ఆప్యాయంగా మాట్లాడుకున్నారు. ఆ సమయంలో అక్కడ ఏపీ బీజేపీ అధ్యక్షుడు మాధవ్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సహా పలువురు నేతలు ఉన్నారు.

2లో

# అమరావతిలో వేడుకలు అభినందనీయం

- రాజ్యాంగస్ఫూర్తితో ఎపిలో అభివృద్ధి
- డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్



అఅమరావతి, (జనవరి 26) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలో తొలిసారి గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో పాటు పలువురు మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. 'అమరావతిలో తొలిసారి గణతంత్ర వేడుకలు అద్భుతంగా జరిగాయి. రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిస్తూ రాష్ట్ర అభివృద్ధి జరుగుతోంది. ఆంధప్రదేశ్ కలల రాజధాని అమరావతిలో తొలిసారి నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో పాల్గొనడం ఆనందాన్నిచ్చింది. ఈ కార్యక్రమం భవిష్యత్తు లక్ష్యాలకు అద్దంపట్టింది. నేలపాడు ప్రాంతంలోని పరేడ్ మైదానంలో నిర్వహించిన వేడుకలో పాల్గొన్న 22 శకటాలు రాష్ట్ర ప్రగతిని ప్రతిబింబించాయి' అని పేర్కొన్నారు. పవన్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'సీఎం చంద్రబాబు నాయకత్వంలో అమరావతి నగరం సకల సౌకర్యాలతో విశ్వనగరంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాను. గణతంత్ర దినోత్సవ వేదిక నుంచి గౌరవ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేసిన ప్రసంగం రాష్ట్ర భవిష్యత్తుకు మార్గనిర్దేశర

2లో

# ఎన్నికల పక్రియలో పెరిగిన మహిళల భాగస్వామ్యం

- ఎన్నికల హామీలు అమలుకు నిలదీస్తున్న మహిళలు
- ఐద్వా సమావేశంలో ప్రొఫెసర్ శాంతాసిన్హా

హైదరాబాద్, (జనవరి 26) : దేశవ్యాప్తంగా ఎన్నికల పక్రియలో మహిళల భాగస్వామ్యం పెరుగు తున్నదని, పోలింగ్ కేంద్రాల్లో వారి ఓటింగ్ శాతమే అధికంగా ఉంటోందని రామన్ మెగసెసే అవార్డు గ్రహీత, ఐద్వా రిసెప్షన్ కమిటీ చైర్పర్సన్ ప్రొఫెసర్ శాంతాసిన్హా తెలిపారు. ఎన్నికల హామీలు అమలు చేయకుంటే ప్రజాప్రతినిధులను నిలదీస్తున్నది కూడా మహిళలేనని గుర్తుచేశారు. దేశవ్యాప్తంగా మహిళల్లో పెరుగుతున్న రాజకీయ చైతన్యానికి ఇది నిదర్శనమన్నారు. ఐద్వా 14వ అఖిల భారత మహాసభలో ఆమె స్వాగతోపన్యాసం చేశారు. మహిళా చైతన్యం మరింత విస్తరించాల్సి ఉందని, పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకోగలమని పేర్కొన్నారు. రాష్ట్రంలో మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలా దేవి, మంత్రాల రాములమ్మ, సుగుణమ్మ, చాకలి ఐలమ్మ వంటి మహిళల పోరాట స్ఫూర్తి కొనసాగుతూనే ఉందన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో దళిత మహిళలు పురుషులతో కలిసి పోరాడారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా వారు తమ ఇళ్లలోనే హింస, నిర్బంధాలను

2లో

APTEL/25/A3189
అఖండ సూర్య
AKHANDASOORYA.COM పత్రిక

## సంపాదకీయం

# ఏది ఉత్తమ చారిత్రక నవల?

కొన్ని సంవత్సరాల క్రితం ఓ పాత పుస్తకాల షాపులో కురుతలైన్ హైదర్ అనే రచయిత్రి ఉర్దూలో రాసిన 'ఆగ్ కా దర్యా' అనే నవల తెలుగు అనువాదం 'అగ్నిధార' చదువుతుంటే ఆ పుస్తకంలో మార్జిన్స్?లో ఒకచోట కనిపించిన మాట Retrospective falsification. గతాన్ని తలుచుకొని వగచడం అని అనుకోవచ్చు దాని అర్థం. తెలుగులో చారిత్రక నవల గురించి ఆలోచించినప్పుడు నాకు ఇదే మాట గుర్తు వస్తుంది. అసలు చారిత్రక నవల అంటే ఏంటి? దాని అవసరం ఏంటి? అని ఒక చరిత్ర విద్యార్థిగా నన్ను నేను ప్రశ్నించుకున్నప్పుడు- చరిత్ర అంటే మానవాళి చేసిన ఓ గొప్ప ప్రయాణం తాలుకూ కథ అనిపిస్తుంది. దానిని తెలుసుకోవడానికి అకడమిక్ చరిత్ర పుస్తకాలు ఇబ్బడి ముబ్బడిగా దొరుకుతాయి. కానీ, చరిత్ర పుస్తకాలతో వచ్చిన సమస్య ఏంటంటే అవన్నీ సంవత్సరాలు, తేదీలు, సంఘటనలుగా విభజించబడిన ఒక బోరింగ్ సబ్జెక్టుగా కనిపిస్తుంది. అలాంటప్పుడు సామాన్యజనాలకి లేదా పాఠకులకి చరిత్ర మీద ఆసక్తి కలిగించడానికి చారిత్రక నవలలు, సినిమాలు చాలా ఉపయోగపడతాయి. అయితే ఈ సంద ర్భంలో సినిమాలని పక్కనపెట్టి నవలల గురించి మాట్లాడుకుంటే తెలుగులో చారిత్రక నవల అనగానే మొదటగా అడివి బాపిరాజు, విశ్వనాథ సత్యనారాయణ, నోరి నరసింహశాస్త్రి, ముదిగొండ శివప్రసాద్ పేర్లు గుర్తొస్తాయి. అయితే వీళ్ళందరి రచనల్లోనూ ఉండే ఒక లక్షణం- గతకాలపు వైభవాన్ని, మనం కోల్పోయిన గొప్ప జీవితాన్ని మనకు అంటే పాఠకులకు ఒక విధంగా చూపిస్తూ పాఠకులకు కొంత మైమరపునూ, "అయ్యో, ఆ కాలంలో మనం లేకపోయామే" అన్న బెంగనూ కలిగించే విధంగా ఉంటాయి. చరిత్ర మీద ఆసక్తి కలిగించడానికి ఈ తరహా నవలలు మొదట్లో కొంత ఉపయోగపడ్డా, ఇవే చరిత్ర అనుకొని పొరబడే ప్రమాదం కూడా ఉంది. గోనగన్నారెడ్డి గజదొంగగా మారి రుద్రమదేవికి సాయం చేశాడని నేను చాలాకాలం నమ్మాను. అది అడివి బాపిరాజు గారి చమత్కారం అని తర్వాత తెలిసింది. ఒకనాటి తెలుగు పాఠకులందరికీ గుర్తు ఉన్న చారిత్రక నవల తెన్నేటి సూరి 'చంఘిజ్?ఖాన్'. ఆ నవల ఆంధ్రపత్రికలో సీరియల్‌గా వస్తున్నప్పుడు, ఎవరో పాఠకులు అడిగారట "నువ్వు చంఘీజ్ ఖాన్ కథ రాస్తున్నావా? లేదా వారం వారం ఈ దేశంలో జరిగే రాజకీయాలు రాస్తున్నావా?" అని. మంగోలియా ప్రజలకు తెలుగువారి జీవన విధానం గురించి ఏమీ తెలిసి ఉండకపోవచ్చు గానీ తెలుగు పాఠకులకి మధ్యయుగాల నాటి మంగోల్ ప్రజల జీవన విధానం గురించి చాలా బాగా తెలుసు అంటే అది తెన్నేటి సూరి గొప్పతనం అనే చెప్పుకోవాలి. ఈ మధ్య వేరే భాషలకి చెందిన కొన్ని విశిష్టమైన చారిత్రక నవలల తెలుగు అనువాదాలు చదివాను. వాటిలో ముఖ్యమైనవి మరాఠీలో శరణ్ కుమార్ లింబాలే రాసిన 'సనాతన్', కన్నడలో వసుధేంద్ర 'తేజో తుంగభద్ర', తమిళంలో జయమోహన్ 'వెళ్లయానై (తెల్ల ఏనుగు)', రా. ముత్తునాగు 'సులుంతీ' నవలలు. వీటిలో 'సనాతన్' నవల మహారాష్ట్ర ప్రాంతంలో జరిగిన చరిత్రాత్మక బీమా కోరేగావ్ యుద్ధానికి ముందు ప్రారంభమై, స్వాతంత్ర్యోద్యమం వరకూ నడుస్తుంది. 'తేజో తుంగభద్ర' విజయనగర సామ్రాజ్య కాలంలో భారత, యూరోప్ దేశాలను కలిపిన వ్యాపారం నేపథ్యంగా నడుస్తుంది. జయమోహన్ 'తెల్ల ఏనుగు' నవల మద్రాస్ నగరం నేపథ్యంలో, 1870లలో బెంగాల్ నుంచి మద్రాస్ వరకూ వ్యాపించిన భయంకరమైన కరువుని కళ్ళకి కట్టినట్టుగా చూపిస్తుంది. రా. ముత్తునాగు 'సులుంతీ' నవల 17వ శతాబ్దంలో మధురై నాయకరాజుల పాలనలో అక్కడ తలెత్తిన రాజకీయ పరిణామాలను చూపిస్తూ, మాధవుడు అనే ఓ మంగలి ప్రధాన పాత్రగా నడిచే కథ. ఈ కథ వస్తుపరంగానూ, రచనాపరంగానూ ఎంతో విశిష్టమైనది. వీటన్నింటిలోనూ పాఠకుడు తనని తాను చూసుకుంటాడు. అప్పటితో పోల్చుకుంటే ఇప్పుడు కాస్త మంచి కాలంలోనే బతుకున్నాం అనే ఓ అవగాహన కలుగుతుంది. ఆ కోవకి చెందిన నవలలు తెలుగులో ఉన్నాయా? అని వెతికితే, నాకు వెంటనే గుర్తు వచ్చేది, బండి నారాయణస్వామిగారి 'శప్తభూమి' నవల. పద్దెనిమిదవ శతాబ్దపు రాయలసీమ చరిత్రనూ ప్రజల సుఖదుఃఖాలనూ కళ్ళకు కట్టినట్టు చూపించిన నవల అది. నవల చివరిలో కథానాయకుడు బిల్లే ఎల్లప్ప చేసే ప్రాణత్యాగాన్ని పాఠకులు అంత సులభంగా మర్చిపోలేరు. ఈ నవలను పాఠకులు కూడా ఎంతో ఆదరించారు.

# అనకాపల్లి ఉపమాక ఆలయాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తాం

ఆలయాన్ని సందర్శించిన ఆమె.. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మర్యాదలతో మంత్రికి అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం వేద పండితులు ఆమెకు ఆశీర్వచనమిచ్చారు. స్వామివారి చిత్రపటాన్ని, తీర్థ ప్రసాదాలను మంత్రికి అందజేశారు. స్వామివారి వార్షిక కల్యాణ నేపథ్యంలో.. ఆలయ వద్ద అధికారులతో హోంమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. అధికారులకు పలు సూచనలిచ్చిన ఆమె.. వారంతా సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ఫిబ్రవరి 27న ఉపమాక వేంకటేశ్వర స్వామివారి వార్షిక కళ్యాణం జరుగుతుందని తెలిపారు. ఆలయానికి రూ. 6 కోట్ల నిధులు మంజూరు చేశామని వెల్లడించారు. స్వామివారి వార్షిక కల్యాణం కూడా అత్యంత వైభవంగా నిర్వహిస్తామని చెప్పుకొచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అనిత పేర్కొన్నారు.

# ఎన్నికల ప్రక్రియలో పెరిగిన మహిళల భాగస్వామ్యం

ఎదుర్కొన్నారని తెలిపారు. ఈ ప్రతిఘటనే మహిళా వర్గపోరాట ఉద్యమాన్ని నిర్మించిందన్నారు. దేశవ్యాప్తంగా అనేకమంది మహిళలు మిల్లులు, పొలాలు, అసంఘటిత రంగాల్లో అణచివేతకు గురవుతున్నారని, వారికి అండగా ఐద్వా నిలుస్తోందని తెలిపారు. కోయంబత్తూరులోని మహిళా మిల్లు కార్మికులు పోలీసుల అణచివేతకు వ్యతిరేకంగా దృఢంగా నిలిచారని, కోల్కత్తాలో జ్యూట్ కార్మికులు సామూహిక తొలగింపులను ప్రతిఘటించారని, ముంబైలోని ధన్రాజ్ కాటన్ మిల్లులోని మహిళా కార్మికులు లేఆఫ్ కు వ్యతిరేకంగా పోరాడాలని, లారీఛార్జి నుంచి కూడా ఎదుర్కొన్నారని వివరించారు. పోరాటాలన్నీ మహిళాశక్తికి స్ఫూర్తివంతమైవన్నారు. 2024 లోక్సభ ఎన్నికల్లో 19 రాష్ట్రాల్లో మహిళా ఓటర్లు పురుషుల కంటే ఎక్కువగా ఉన్నారని. వారే నిర్ణయాత్మక శక్తిగా మారుతున్నారని శాంతా సిన్హా పేర్కొన్నారు. ఈ ప్రమాదాన్ని గమనించే ఇప్పుడు ఎస్ఐఆర్ పేరుతో మహిళల ఓట్లను తొలగించే చర్యలకు పాల్పడుతున్నారని వివరించారు. రాజ్యాంగం ప్రకారం లింగభేదం లేకుండా చట్టం ముందు అందరూ సమానమేనని, కానీ ఉపాధిలో, సమాన పనికి సమాన వేతనంలో భేదాలున్నాయని తెలిపారు. మహిళలకు ప్రసూతి ఉపశమనం, రాజకీయ ప్రాతినిధ్యం, గౌరవం వంటివి అవిశ్రాంత పోరాట ఫలితంగా వచ్చాయని గుర్తు చేశారు. మహిళల పోరాటాల ఫలితంగానే వరకట్నం, గృహహింస, లైంగిక హింసకు వ్యతిరేకంగా చట్టాలు సాధించుకోగలిగామన్నారు. మహిళా సాధికారతలో ప్రధానంగా పనిచేసే హక్కు, విద్యా హక్కు, ఆరోగ్య హక్కు విషయంలో అసమానతలు కొనసాగుతూనే ఉన్నాయని వివరించారు. కులం, లింగం, తరగతి వంటి విభజన ద్వారా అత్యంత అవమానకరమైన, ఆసురక్షిత పనులకు మహిళలను పరిమితం చేస్తున్నారని, దీన్ని వ్యతిరేకించాలని కోరారు. దేశవ్యాప్తంగా అశా వర్కర్లు, అంగన్వాడీలు చేస్తోన్న పోరాటాలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయన్నారు. అనేక రాష్ట్రాల్లో 8వ తరగతి తర్వాత పెద్ద సంఖ్యలో బాలికలు చదువు మానేస్తున్నారని, ప్రభుత్వ మాధ్యమిక పాఠశాలలు లేకపోవడం, రక్షణలేదని ప్రయాణం వంటి కారణాలు శ్రామిక తరగతి కుటుంబాలకు విద్యను దూరం చేస్తున్నాయని, ఫలితంగా బాల్య వివాహాలు పెరుగుతున్నాయని వివరించారు. దళిత, ఆదివాసీ బాలికలు ఈ ముప్పును తీవ్రంగా ఎదుర్కొంటున్నారన్నారు.

మహిళల ఆరోగ్య సంరక్షణ బాధ్యతలు ప్రభుత్వాలవేనని స్పష్టం చేశారు. దీనికోసం పంచాయతీ నుంచి పార్లమెంటు వరకు, పని స్థలం నుంచి వీధి వరకు సమిష్టి పోరాటాలకు 'ఐద్వా' మహాసభరూపకల్పన చేయాలని అభిలాషించారు. ఐద్వా అఖిల భారత మహాసభలో పలువురు సౌహార్ద సందేశాలు ఇచ్చారు. ఆలిండియా మహిళా సాంస్కృతిక సంఘటన్ అధ్యక్షులు శోభ మాట్లాడుతూ 21వ శతాబ్దంలో కూడా ఆడపిల్లను పుట్టనివ్వని దుస్థితిని చూస్తున్నామన్నారు. మహిళల పట్ల సమాజ దృక్పథం ఇంకా పాతకాలపు ఆలోచనలతోనే ఉందన్నారు.. భూస్వామ్య విలువలే అనుసరించబడుతున్నాయని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలు కరువయ్యాయన్నారు. పెట్టుబడిదారీ విధానం వల్ల పేదరికం, నిరుద్యోగం వంటి అనేక సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. పాత కాలపు ఆలోచనలను విడనాడి భూస్వామ్య, పెట్టుబడిదారీ భావజాలాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని కోరారు. సమాజంలోని సమానత్వ భావనకు పెను ముప్పు పొంచి ఉందని ఆలిండియా ప్రోగ్రెసివ్ ఉమెన్స్ అసోసియేషన్ కార్యదర్శి నాగమణి అన్నారు. మహిళలు పోరాటాల ద్వారా సాధించుకున్న పురోగతిని, కష్టార్జితాన్ని నిర్వీర్యం చేసేలా చట్టాలను మారుస్తున్నారని విమర్శించారు. ఆశారాం బాపు, కుల్దీప్ సింగ్ వంటి లైంగిక దాడి నిందితులను విడుదల చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.. రాజకీయాల్లో మహిళలకు సమాన ప్రాతినిధ్యం అనేది అందని ద్రాక్షలాగే ఉందన్నారు. తెలంగాణ బాస్కెట్ బాల్ క్రీడాకారిణి విహారెడ్డికి సన్మానం ఐద్వా అఖిల భారత మహాసభ వేదికపై తెలంగాణ బాస్కెట్ బాల్ క్రీడాకారిణి విహారెడ్డిని నాయకులు సన్మానించారు. ఆమె మరింత రాణించాలని ఆకాంక్షించారు.

# స్వర్ణాంధ్ర- 2047 లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృషి

జీవనాన్ని సులభంగా, పరిపాలనను మరింత తెలివైనదిగా మార్చుతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రతి కార్యక్రమం వెనుక ఉన్న ప్రధాన లక్ష్యం ఒక్కటే.. సేవల అందించడం మెరుగుపరచడం, ప్రభుత్వాన్ని ప్రజలకు మరింత చేరువ చేస్తుందన్నారు. దీపం 2.0 ద్వారా ఏడాదికి 3 ఎల్పీజీ సిలెండర్లను ప్రభుత్వం అందిస్తోందని వివరించారు. మహిళలు, ట్రాన్స్‌జెండర్ల కోసం ఉచిత బస్ ప్రయాణ సౌకర్యాన్ని స్త్రీ శక్తి పథకం ద్వారా అందిస్తోందని చెప్పారు. రూ.978 కోట్ల నిధులను ప్రధానమంత్రి స్వనిధి కోసం ఖర్చు చేశామని పేర్కొన్నారు. పది సూత్రాలు అమలు చేస్తూ ప్రభుత్వం ముందుకు వెళ్తోందని వివరించారు. ఇక ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్లో సామాజిక పెన్షన్లు అత్యంత కీలకమైనవని అభివర్ణించారు. ప్రతి నెలా 63 లక్షల మందికిపైగా ప్రజలకు సామాజిక పెన్షన్లు అందిస్తున్నట్లు గుర్తు చేశారు గవర్నర్. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనపై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించిందన్నారు. అలాగే పాపులేషన్ మేనేజ్‌మెంట్‌పై ఈ ప్రభుత్వం దృష్టి పెట్టిందని తెలిపారు. నీటి భద్రత ప్రభుత్వ విధానమని చెప్పారు. పోలవరంతో సహా అన్ని ప్రాజెక్టులు పూర్తి చేయడంపై ప్రభుత్వం ఇప్పటికే దృష్టి కేంద్రీకరించిందని చెప్పారు. పోలవరం-నల్లమల్ల సాగర్ ప్రాజెక్ట్‌పై ఇతర రాష్ట్రాలకు ఇబ్బంది కలగకుండా ఏపీ ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. రైతుల కోసం ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధతో ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు. అందుకోసం పొలం పిలుస్తోంది, రైతన్న మీ కోసం, తదితర కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తోందని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ వివరించారు. నేటి గణతంత్ర వేడుక చరిత్రాత్మకమని అభివర్ణించారు. తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ప్రజల రాజధాని అమరావతిలో జాతీయ జెండాను ఎగురవేస్తున్నామన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా మన రాష్ట్రానికి స్పష్టమైన దిశ లేకుండా నిలిచిపోయిందని పేర్కొన్నారు. దాంతో రాజధాని నిర్మాణం సైతం ఆగిపోయిందని గుర్తు చేశారు. ఆర్థిక విశ్వాసం దెబ్బతిందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలే ? ప్రగతికి నిజమైన శిల్పులని అభివర్ణించారు. ప్రభుత్వ ప్రతి చర్య, ప్రతి సంస్కరణ, ప్రతి సమీక్ష ప్రజల ఆకాంక్షలను నెరవేర్చుతూ వృద్ధిని పునరుద్ధరించడానికే ఉద్దేశించబడిందని స్పష్టం చేశారు. ఈ ప్రయాణం సులభం కాదు.. దీనికి క్రమశిక్షణ, సహనశక్తి, సామూహిక లక్ష్యంపై అపారమైన విశ్వాసం అవసరమయ్యాయన్నారు. ఫలితాలు ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రాజెక్టులు ముందుకు సాగుతున్నాయని.. సంస్థలు తిరిగి బలపడుతున్నాయని.. ప్రజల విశ్వాసం మళ్లీ స్థాపితమవుతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. పునరుద్ధరణ మార్పు ప్రయాణం ప్రారంభమైందని వ్యాఖ్యానించారు. ఈ దిశను మరింత స్పష్టంగా ముందుకు తీసుకెళ్లేందుకు.. ఈ ప్రభుత్వం స్వర్ణాంధ్ర 2047 కార్యాచరణను ఒక స్పష్టమైన దృష్టిలో స్థిరపరిచిందని చెప్పారు. భారత స్వాతంత్ర్య శతాబ్ది నాటికి, బలమైన, సమగ్ర, ప్రపంచ స్థాయిలో పోటీతత్వం గల రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడమే ఈ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా సుపరిపాలనకు పది సూత్రాలు.. పేదరికం లేని సమాజం, యువగళం, జనాభా నిర్వహణ - మానవ వనరుల అభివృద్ధి, నీటి భద్రత, ఆగ్రి టెక్, మౌలిక సదుపాయాలు, ఇంధనం, బ్రాండ్ ఏపీ, స్వచ్ఛాంధ్ర, స్మార్ట్ గవర్నెన్స్ లక్ష్యాలను జస్టిస్ అబ్దుల్ వివరించారు. ఈ పది మార్గదర్శక సూత్రాల ఆధారంగా సాధించిన పురోగతిని, రాష్ట్ర దిశను, గమ్యాన్ని నిర్వచిస్తున్న విజయాలను ప్రజల ముందుంచడం గర్వకారణమని గవర్నర్ అభివర్ణించారు. అతి త్వరలోనే భారతదేశంలో తొలి క్వాంటం కంప్యూటర్‌ను అమరావతి క్వాంటం వ్యాలీలో ఏర్పాటు చేస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. శ్రీహరికోట పరిసర ప్రాంతాల్లో స్పేస్ సిటీ ఏర్పాటు ద్వారా అంతరిక్ష సాంకేతిక స్టార్టప్‌లు, తయారీ రంగాన్ని ప్రోత్సహిస్తూ, ఆంధ్రప్రదేశ్‌ను ఆవిష్కరణల అగ్రగామి కేంద్రంగా నిలబెడుతున్నామన్నారు. రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ కృత్రిమ మేధ , బ్లాక్ చెయిన్ సాంకేతికతలను సమన్వయం చేస్తూ, పాలనలో పారదర్శకతను సామర్థ్యాన్ని మరింత పెంచుతోందని తెలిపారు. ఆరోగ్య రంగంలో, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, ఖచ్చితమైన వ్యాధి నిర్ధారణ కోసం ఏఐ ఆధారిత వైద్య నిర్ధారణ సేవలను విస్తరిస్తున్నామని పేర్కొన్నారు. వాట్సాప్‌లోనే 119 ప్రభుత్వ సేవలు అందుబాటులోకి వచ్చాయని గుర్తు చేశారు. సర్టిఫికెట్లు పొందడం, సంక్షేమ పథకాల స్థితిని తెలుసుకోవడం, ఫిర్యాదులు నమోదు చేయటం తదితర అంశాలు ఇప్పుడు క్షణాల్లో సాధ్యమవుతున్నాయన్నారు. ఇప్పుడు పాలన ఒక మెసేజ్ దూరంలోనే ఉందని చమత్కరించారు. భారతదేశంలోనే డ్రోన్ రాజధానిగా ఆంధ్రప్రదేశ్ ఎదుగుతోందని చెప్పారు. కర్నూలు జిల్లా ఓర్వకల్‌లో 300 ఎకరాల విస్తీర్ణంలో డ్రోన్ సిటీ నిర్మాణం జరుగుతోందన్నారు. ఏపీ డ్రోన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ కార్యక్రమాలు.. ఏపీని దేశంలో అగ్రస్థానంలో నిలబెట్టే దిశగా సాగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్, మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.

# భరాత్‌కు ప్రపంచదేశాల శుభాకాంక్షలు

సందేశమిచారు. భారత ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత్, ప్రపంచంలో పురాతన ప్రజాస్వామ్య దేశం యూఎస్‌ల మధ్య చరిత్రాత్మక సంబంధం కొనసాగుతోంది. రక్షణ, ఇంధనం వంటి అభివృద్ధి చెందుతున్న రంగాల్లో భారత్ అమెరికాల మధ్య సహకారం మంచి ఫలితాలను ఇస్తుందని ఆశిస్తున్నాం. రాబోయే రోజుల్లో ఉమ్మడి లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లేందుకు ఎదురుచూస్తున్నాం అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో పేర్కొన్నారు. భారత ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. న్యూఢిల్లీ అంతర్జాతీయ అజెండాలోని కీలక సమస్యలను పరిష్కరించడంలో చురుకుగా వ్యవహరిస్తోంది. భారత్‌తో ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విలువైనదిగా భావిస్తున్నాం. మా ఉమ్మడి ప్రయత్నాల ద్వారా బహుళ రంగాలలో నిర్మాణాత్మక, ద్వైపాక్షిక సహకారాన్ని మరింత విస్తరించే విధంగా చర్యలు తీసుకుంటున్నాం రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ తెలిపారు. భారతీయులందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. గతంలో భారత్‌లో గణతంత్ర వేడుకల్లో పాల్గొనడం ఎంతో విలువైన జ్ఞాపకం. భారత్, ఫ్రాన్స్‌ల బంధాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు ఫిబ్రవరిలో కలుద్దాం అంటూ ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ సందేశం వెలువరించారు. భారతీయులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. ఈ ఏడాది గణతంత్ర వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొనడం ఆనందంగా ఉంది. భారత్-ఐరోపా యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునే దిశగా పయనిస్తున్నాం. ఐరోపా యూనియన్‌తో భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత ముందుకువెళ్లాలని కోరుకుంటున్నాం యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లెయెన్ తెలిపారు.

# పాలనలో టెక్నాలజీ వినియోగం పెంచాలి

ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. ప్రభుత్వ పాలనలో ఎదురయ్యే అనేక సమస్యలను టెక్నాలజీతో సులభంగా పరిష్కరించవచ్చని అన్నారు. ముఖ్యంగా, ప్రభుత్వ సేవల్లో కృత్రిమ మేధ (ఏఐ) వినియోగాన్ని పెంచాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను (గ్రీవెన్సులు) ఏఐ ద్వారా వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. 'మన మిత్ర' - వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ప్రస్తుతం 878 రకాల ప్రభుత్వ సేవలను అందిస్తున్నామని, ఇప్పటివరకు 1.43 కోట్ల మంది ఈ సేవలను వినియోగించుకున్నారని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం వైద్యం, వ్యవసాయం, రెవెన్యూ, రహదారులు, ఆర్టీఏ, అగ్నిమాపక శాఖల పనితీరుపై కూడా సీఎం సమీక్షించి, అధికారులకు పలు సూచనలు చేశారు.

# అంతరిక్ష కేంద్రంలో పరిశోధనలు

ఈ మేరకు రాష్ట్రపతి భవన్ ఎక్స్ వేదికగా వెల్లడించింది. 2025 జూన్‌లో 'యాక్సియమ్-4' మిషన్ ద్వారా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి శుభాన్షు శుక్లా అడుగుపెట్టారు. దాదాపు 18 రోజుల పాటు ఆయన అక్కడే ఉండి అంతరిక్ష పరిశోధనలకు అవసరమైన కీలక ప్రయోగాలు చేశారు. ఖగోళంలో జీరో గ్రావిటీ పరిస్థితుల్లో మానవ కండరాలకు కలిగే నష్టం, మానవ జీర్ణ వ్యవస్థ ఎలా పని చేస్తుందనే అంశాలపై ఆయన వీడియో చిత్రీకరించారు. అలాగే అంతరిక్షంలో మానవ వ్యోమగాముల పరిస్థితిపై సైతం ఆయన అధ్యయనం చేశారు.

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)ను సందర్శించిన తొలి భారతీయుడిగావ్యోమగామి గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా రికార్డుకెక్కారు. భారత్ సొంతంగా చేపట్టబోయే మానవసహిత అంతరిక్ష యాత్ర గగన్‌యాన్‌కు ఎంపికైన మరో వ్యోమగామి గ్రూప్ కెప్టెన్ ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్ రెండో అత్యున్నత శౌర్య పురస్కారం 'కీర్తి చక్ర'ను అందజేశారు.

# ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

దేశాన్ని కలిసి నిర్మించాలనే సంకల్పంతో ముందుకు సాగడానికి మనకు కొత్త శక్తిని, ప్రేరణను ఇస్తుందన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా మన దేశవాసులందరికీ అనేకానేక శుభాకాంక్షలు. భారతదేశ గర్వం, కీర్తికి ప్రతీక అయిన ఈ జాతీయ పండుగ.. మీ అందరి జీవితాల్లో కొత్త శక్తిని, ఉత్సాహాన్ని నింపాలి. అభివృద్ధి చెందిన భారతదేశం కోసం సంకల్పం మరింత బలపడాలి' అని ఎక్స్ వేదికగా ప్రధాని పేర్కొన్నారు.

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగం ఎంతో స్ఫూర్తిదాయకమైనదని మోదీ అన్నారు. ఆమె ప్రసంగం ప్రతి పౌరుడు ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి, రాజ్యాంగ విలువలను రక్షించడానికి, ఇంకా అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడానికి వారి నిబద్ధతను బలోపేతం చేయడానికి ప్రేరేపిస్తుందన్నారు.

# అమరావతిలో వేడుకలు అభినందనీయం

చేసింది. భారత రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిస్తూ అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్తామని తెలియజేస్తున్నా. రాష్ట్ర ప్రజలందరికీ మరోసారి 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. కూటమి ప్రభుత్వం వేసే ప్రతి అడుగు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా.. రాష్ట్రాభివృద్దే ధ్యేయంగా ఉంటుందని మాటిస్తున్నాము' అని పవన్ అన్నారు.

జ్ఞాన అఖండ సూర్య మంగళవారం 27 జనవరి 2026

# గిరిజన గ్రామాల్లో మౌలిక వసతులే లక్ష్యం: ఏపీ పంచాయతీ రాజ్ ఛాంబర్ పర్యటన

- సీతంపేటలో పసుపు రైతులతో ముఖాముఖి
- గజిలి గడ్డ రిజర్వాయర్‌ను సందర్శించిన రాజేంద్ర ప్రసాద్ బృందం



సీతంపేట/మన్యం జిల్లా, అఖండ సూర్య (జనవరి 26) : ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ నాయకత్వంలో, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆనెపు రామకృష్ణ నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ప్రతినిధి బృందం సోమవారం మన్యం జిల్లా సీతంపేట మండలంలోని చాకలిగూడ గ్రామంలో పర్యటించింది. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, రైతుల సమస్యలే అజెండాగా సాగిన ఈ పర్యటనలో అనేక కీలక అంశాలను కమిటీ చర్చించారు. పర్యటనలో భాగంగా ప్రతినిధి బృందం గిరిజన పసుపు రైతులను కలిసి ముఖాముఖి మాట్లాడారు. గ్రామాల్లో రహదారులు, తాగునీరు వంటి సౌకర్యాల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. పసుపు పంట దిగుబడి, ప్రస్తుతం వస్తున్న ఆదాయం, మార్కెటింగ్ సౌకర్యాల గురించి గిరిజన రైతులతో చర్చించారు. ఆదాయ వనరులను పెంచడానికి తీసుకోవాల్సిన చర్యలపై గిరిజన ప్రజల అభిప్రాయాలను రాజేంద్ర ప్రసాద్ సేకరించారు. అనంతరం శ్రీకాకుళం జిల్లా బూర్జ మండలం, బొమ్మిక గ్రామంలోని గజిలి గడ్డ రిజర్వాయర్?ను ప్రతినిధి బృందం సందర్శించింది. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఎన్టీఆర్ ముందుచూపు: "ప్రకృతి ఒడిలో, కొండల మధ్య ఎంతో ముందుచూపుతో స్వర్గీయ నందమూరి తారకరామారావు ఈ రిజర్వాయర్‌ను నిర్మించారు. గిరిజన గ్రామాలకు సాగు, తాగునీరు అందించిన ఆయన ఈ ప్రాంత ప్రజల గుండెల్లో దేవుడిగా నిలిచిపోయారు" అని కొనియాడారు. నిరంతర నీటి సరఫరానే గ్రామీణాభివృద్ధికి బలమైన పునాది అని, రైతుల సాగుకు భరోసా కల్పించినప్పుడే గ్రామాలు బాగుపడతాయని ఆయన స్పష్టం చేశారు. ఈ పర్యటనలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. వినోద్ రాజు, శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు భానోజీ నాయుడు, చిత్తూరు జిల్లా పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు చుక్కా ధనుంజయ యాదవ్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తితోనే దేశాభివృద్ధి: జాయింట్ కలెక్టర్ టి. నిశాంతి



అమలాపురం, అఖండ సూర్య (జనవరి 26) : భారత రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రతి ఒక్క రూ నడవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిశాంతి పేర్కొన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు జాయింట్ కలెక్టర్ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మువ్వన్నెల జెండాను ఆవిష్కరించి గౌరవ వందనాన్ని సేకరించారు. ఈ సందర్భంగా ఆమె ప్రసం గిస్తూ సమాజంలోని ప్రతి ఒక్కరూ మన రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా నడుచుకోవాలని అప్పుడే రాజ్యాంగ నిర్మాతల కలలు సాకారం అవుతాయన్నా రు ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం మన దని నాటి రాజ్యాంగ నిర్మాతలు ఎంతో ముందు చూపుతో దేశంలోని పౌరులందరికీ సమాన అవకాశాలు కల్పించేం దుకు, ఆర్థిక అసమానతల ను తొలగించేందుకు గొప్ప రాజ్యాంగాన్ని మనకు అందించారని గుర్తు చేశారు. రాజ్యాంగ నిర్మాతల ఆశయాలకు అనుగుణంగా మెలుగుతూ ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడేందుకు కృషి చేయాలన్నారు జిల్లా ప్రజలకు గణతంత్ర దినోత్స వ శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులను అందించిందన్నారు న్యాయం, స్వేచ్ఛను అందించి సోదర భావంతో ఐక్యతను చాటాలన్నారు. గణతంత్ర దినోత్సవ స్ఫూర్తితో వికసిత్ భారత్, వికసిత్ ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి పాటుపడదా మన్నారు నవ భారతావనిలో భాగస్వామ్యం అవుదా మన్నారు.ప్రతి ఒక్కరూ రాజ్యాంగ విలువలు కాపాడి ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడా లన్నారు భారత రాజ్యాం గం మనకు ప్రసాదించిన హక్కులను కాపాడుతూ, గౌరవిస్తూ బాధ్యతగల పౌరులుగా మెలగాల న్నారు. మహనీయుల ఆశయాలను ముందుకు తీసు కెళ్తూ శాంతి, సౌభాగ్యాల భార తావని కోసం మనమంతా పున రంకితమవుదామన్నారు. తొలుత కలెక్టరేట్ ప్రాంగణంలో మహాత్మా గాంధీ అంబేద్కర్ కాంస్య విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే మాధవి, ఏవో కాశీ విశ్వేశ్వర రావు సెక్షన్ సూప రింటెండెంట్లు రమణకుమారి సుబ్బరాజు వికాసా జిల్లా మేనేజర్ జి రమేష్ రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# నగరాభివృద్ధికి పునరంకితం కావాలి: కమిషనర్ రాహుల్ మీనా



రాజమహేంద్రవరం, అఖండ సూర్య (జనవరి 26) : 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నగరపాలక సంస్థ కార్యాలయం నందు సోమవారం ఘనంగా జరిగాయి.

కార్యక్రమంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజుతో పాటు కమిషనర్ రాహుల్ మీనా ముఖ్య అతిథిగా పాల్గొని మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. తొలుత కార్యాలయ ఆవరణలోని మహాత్మ గాంధీ, డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా భిన్నత్వంలో ఏకత్వం, జాతీయ గీతాలను విద్యార్థులు ఆలపించి కార్యాలయ ఆవరణాన్ని దేశభక్తితో నింపారు. అనంతరం కమిషనర్ రాహుల్ మీనా మాట్లాడుతూ.. సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా భారతదేశం అవతరించిన ఈ శుభ దినోత్సవాన్ని పురస్కరించుకుని నగర ప్రజలు, ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. గణతంత్ర దినోత్సవ స్ఫూర్తితో మరింత ఉత్తమ సేవలు అందించి నగర సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని ఉద్యోగులకు సూచించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ..భారతదేశం ప్రగతిపథంలో దూసుకెళుతూ శక్తివంతమైన దేశంగా మారుతోందని, అందుకు ఆధారమైన రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26 దేశ ప్రజలకు పండుగలాంటిదన్నారు. మన రాజ్యాంగం వల్లే భారతదేశం ప్రపంచంలో ప్రత్యేకంగా నిలిచిందన్నారు. అటువంటి రాజ్యాంగ విలువలు, హక్కులను కాపడటం ప్రతిఒక్కరి బాధ్యత అని ఉద్ఘాటించారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ డైరక్టర్ యానాపు యేసు, శాలివాహన వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరక్టర్ దాలిపర్తి వేమన, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరక్టర్ దాసరి ప్రియ సౌజన్య, ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరక్టర్ గంట స్వరూప దేవి, అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకట రమణ, సెక్రటరీ శైలజవల్లి, డిప్యూటీ డైరక్టర్ రామారావు, సిటీ ప్లానర్ జి.వి.ఎస్.ఎన్.మూర్తి, ఎస్ఈ రీటా, మేనేజర్ సీహెచ్ శ్రీనివాసరావు, ఎంహెచ్ఓ ఎ.వినూత్న, ఈఈ మదర్షా అలీ, సీఎంఎం రామలక్ష్మి, అకౌంటెంట్ నాగమణి, ఆర్ఎంసి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజా సేవకు పునరంకితం

## - జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్



బాపట్ల జిల్లా ఎస్పీ కార్యాలయం, అఖండ సూర్య (జనవరి 26) : దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు బాధ్యతలను ప్రతి పౌరుడు గౌరవించాలని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ పిలుపునిచ్చారు. సోమవారం బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసు దళాల నుండి గౌరవ వందనాన్ని స్వీకరించి, పోలీస్ సిబ్బందికి చిన్నారులకు మిఠాయిలు పంచి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, అనేక మంది స్వతంత్ర సమరయోధుల సుదీర్ఘ పోరాటం ఫలితంగా భారతదేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. పరాయి పాలన నుండి విముక్తి పొందిన అనంతరం, దేశ పరిపాలన కోసం స్వంత రాజ్యాంగం అవసరమని గుర్తించి రాజ్యాంగ ముసాయిదా కమిటీని ఏర్పాటు చేశారని తెలిపారు. ఆ కమిటీ ప్రపంచంలోనే అతిపెద్ద లిఖితపూర్వక రాజ్యాంగాన్ని రూపొందించిందని గుర్తు చేశారు. ప్రతి పౌరుడికి సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అందించడమే లక్ష్యంగా రూపొందించబడిన భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యానికి వెన్నెముక వంటిదని పేర్కొన్నారు. ఈ రాజ్యాంగం 1950 జనవరి 26వ తేదీన అమలులోకి వచ్చిందని, అప్పటి నుండి భారతదేశం సంపూర్ణ ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా అవతరించిందన్నారు. ఈ చారిత్రక ప్రాముఖ్యత కారణంగానే ప్రతి ఏడాది జనవరి 26ను గణతంత్ర దినోత్సవంగా ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారతదేశంలో శాంతిభద్రతలు సజావుగా కొనసాగేందుకు రాజ్యాంగ బద్ధమైన చట్టాలే ఆధారమని, వాటిని సమర్థవంతంగా అమలు చేయడంలో పోలీసు యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ పోలీస్ యంత్రాంగానికి సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జి. రామాంజినేయులు, ఏవో బి.శ్రీనివాస రావు, ఏఆర్ డీఎస్పీ పి.విజయసారథి, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ జి.నారాయణతో పాటు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, చిన్నారులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ రక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలి

## - ఎమ్మెల్యే నరేంద్ర వర్మ



బాపట్ల జిల్లా, అఖండ సూర్య (జనవరి 26) : బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, త్రివర్ణ పతాకానికి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ; ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని కలిగిన దేశం మనదని, డా. బి.ఆర్. అంబేద్కర్ అందించిన ఈ రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛను కల్పించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గణతంత్ర స్ఫూర్తిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రజాస్వామ్య విలువలకు విఘాతం కలగకుండా, రాజ్యాంగ బద్ధంగా పాలన సాగాలని ఆయన ఆకాంక్షించారు. యువత రాజ్యాంగం పట్ల అవగాహన పెంచుకోవాలని, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. మన పూర్వీకుల త్యాగాల ఫలమే నేటి స్వేచ్ఛా భారతం. రాజ్యాంగ స్ఫూర్తితో అందరం కలిసికట్టుగా నవ్యాంధ్ర నిర్మాణానికి, బాపట్ల అభివృద్ధికి పునరంకితం అవుదామని అన్నారు. విద్య, వైద్యం, మరియు మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, నియోజకవర్గంలోని ప్రతి పేదవాడికి ప్రభుత్వ ఫలాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, కులమతాలకు అతీతంగా అందరం కలిసికట్టుగా బాపట్ల అభివృద్ధికి తోడ్పడదామని ఎమ్మెల్యే అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో బాపట్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు తాము కట్టుబడి ఉన్నామని బాపట్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల ప్రతినిధులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజ్యాంగ విలువలే మనకు మార్గదర్శకం..

## - ప్రజలకు మరింత చేరువగా పోలీస్ సేవలు
## - జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు



ప్రకాశం జిల్లా, అఖండ సూర్య (జనవరి 26) : జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వేడుకగా జరిగాయి. జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు, ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసు దళాల నుండి గౌరవ వందనాన్ని స్వీకరించి, జిల్లా పోలీస్ అధికారులు సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ఎందరో మేధావులు, త్యాగధనులు అనేక సంవత్సరాల పాటు అహర్నిశలు కృషి చేసి మన దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యమైన భారతదేశ రాజ్యాంగం 1950 జనవరి 26వ తేదీ నుండి పూర్తిస్థాయిలో అమలులోకి వచ్చిందని, ఆ చారిత్రక రోజు నుండి ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకుంటున్నామన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలు, హక్కులు, బాధ్యతలను ప్రతి పౌరుడు గౌరవించాలని, ముఖ్యంగా పోలీస్ సిబ్బంది రాజ్యాంగ స్ఫూర్తితో నిబద్ధత, నిష్పక్షపాతతతో ప్రజల హక్కులను కాపాడుతూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు ఇంకా మెరుగైన సేవాలందించాలన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులు, సిబ్బందికి మిఠాయిలు పంచిపెట్టి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, ఏఆర్ డిఎస్పీ కె.శ్రీనివాసరావు, డిపిఓ ఏవో రామ్ మోహన్ రావు, సీఐలు, ఆర్ఐలు ఎస్సైలు, డిపిఓ సిబ్బంది సిబ్బంది పాల్గొన్నారు.

# దేశాభివృద్ధిలో బాబు జగజీవన్ రామ్ పాత్ర అనన్యం

## - ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు



బాపట్ల జిల్లా భట్టిప్రోలు వేమూరు, అఖండ సూర్య (జనవరి 26) : భారత మాజీ ఉప ప్రధాని, అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగజీవన్ రామ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనంద బాబు పిలుపునిచ్చారు. సోమవారం భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామ ఉత్తర సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాబు జగజీవన్ రామ్ భారీ కాంస్య విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. విగ్రహ ఆవిష్కరణ అనంతరం జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జగజీవన్ రామ్ కేవలం దళిత నేతగానే కాకుండా, దేశ వ్యవసాయ శాఖ మంత్రిగా 'హరిత విప్లవం' ద్వారా దేశాన్ని ఆకలి కటకటల నుంచి కాపాడిన మహనీయుడని గుర్తుచేశారు. నేడు గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్న శుభతరుణంలో, రాజ్యాంగం కల్పించిన ఫలాలను దళితులు, బహుజనులకు అందించడంలో జగజీవన్ రామ్ చేసిన పోరాటం మరువలేనిదని కొనియాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్ వంటి మహనీయుల ఆశయాలకు అనుగుణంగా సామాజిక న్యాయాన్ని అమలు చేస్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. వెల్లటూరు గ్రామంలో సామాజిక చైతన్యం పెరగడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెల్లటూరు గ్రామ అభివృద్ధికి, ముఖ్యంగా ఎస్సీ కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు తమ వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# లోకాయుక్త కార్యాలయంలో మువ్వన్నెల రెపరెపలు..

## – ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు



కర్నూలు జిల్లా, అఖండ సూర్య (జనవరి 26) : 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఉదయం లోకాయుక్త సంస్థ ఆవరణలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉప లోకాయుక్త పి. రజినీ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ జెండాకు వందనం గావించారు. ఈ సందర్భంగా పోలీసుల నుండి గౌరవ వందనాన్ని స్వీకరించిన ఉప లోకాయుక్త, భారత రాజ్యాంగం దేశానికి ఇచ్చిన విలువలు, హక్కులు, బాధ్యతలను ప్రతి పౌరుడు గుర్తించి పాటించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవం దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టతకు ప్రతీకగా నిలుస్తుందని, నైతిక విలువలు, పారదర్శకత, బాధ్యతాయుత పాలనకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లోకాయుక్త సంస్థ రిజిస్ట్రార్ టి. వెంకటేశ్వర రెడ్డి, డైరెక్టర్ (ఇన్వెస్టిగేషన్) ఐ.జి.పి. వెంకట రమణ రెడ్డి, డైరెక్టర్ (లీగల్) టి. మురళి మోహన్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొని గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించారు. వేడుకలు జాతీయ గీతంతో ముగిశాయి.

# రాజ్యాంగ విలువలే ప్రగతికి సోపానాలు

## – జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్



రాజమహేంద్రవరం, అఖండ సూర్య (జనవరి 26) : చారిత్రాత్మక రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల మైదానంలో సోమవారం జరిగిన 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు దేశభక్తి ప్రపూరిత వాతావరణంలో అట్టహాసంగా జరిగాయి. ఇన్?ఛార్జి జిల్లా కలెక్టర్  జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ ముఖ్య అతిథిగా విచ్చేసి మువ్వన్నెల పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన పోలీసు దళాల నుండి గౌరవ వందనం స్వీకరించి, జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రగతి సందేశాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా జేసీ మేఘా స్వరూప్ మాట్లాడుతూ; రాజ్యాంగం కల్పించిన సామాజిక న్యాయం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. జిల్లాలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతున్నాయని వివరించారు. జిల్లాలో పారిశ్రామికాభివృద్ధి, పర్యాటకం గోదావరి డెల్టా వ్యవసాయ రంగం సాధించిన పురోగతిని అయినా కొనియాడారు. రాజమండ్రిని ఒక విద్యా సాంస్కృతిక కేంద్రంగా మరింత తీర్చిదిద్దుతామని ప్రకటించారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, రాజ్యాంగం కల్పించిన హక్కులతో పాటు బాధ్యతలను విస్మరించకూడదని యువతకు దిశానిర్దేశం చేశారు. డిజిటల్ గవర్నెన్స్ ద్వారా పారదర్శకమైన సేవలు అందించడంలో జిల్లా యంత్రాంగం ముందుందని పేర్కొన్నారు. విధి నిర్వహణలో అంకితభావం ప్రదర్శించిన పోలీసు అధికారులు, రెవెన్యూ ఇతర శాఖల సిబ్బందికి జేసీ మేఘా స్వరూప్ ప్రశంసా పత్రాలను అందజేశారు. వారి కృషీ వల్లే జిల్లా అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని అభినందించారు. ఈ వేడుకల్లో జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ , నగర కమీషనర్ రాహుల్ మీనా, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, రుడా చైర్ పర్సన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామ మూర్తి, ఆర్డీవోలు ఆర్. కృష్ణ నాయక్, రాణి సుస్మిత, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.కె. రామచంద్ర, పలువురు న్యాయమూర్తులు ప్రజా ప్రతినిధులు పాల్గొని దేశభక్తిని చాటారు.

# మన్యం ప్రగతికి రాజ్యాంగమే శ్రీరామరక్ష

## ఐటీడీఏ పీఓ వి. తిరుమణి శ్రీపూజ



పాడేరు, అఖండ సూర్య (జనవరి 26) : సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఐటీడీఏ ప్రాంగణంలో జాతీయ జెండాను ఐటిడిఎ పిఓ తిరుమణి శ్రీ పూజ ఆవిష్కరించారు. అనంతరం ఐటిడిఏ లో వివిధ విభాగాలు సేవలందిస్తున్న అధికారులకు, సిబ్బందికి అవార్డులను ప్రధానం చేశారు. ముందుగా స్వాతంత్ర సమరయోధులు అల్లూరి సీతారామరాజు, గాం మల్లుదొర, బిర్సా ముండా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. పాఠశాల విద్యార్థులకు చాక్లెట్లు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వెంకటేశ్వరరావు, ఐటీడీఏ పరిపాలనాధికారి ఎం. హేమలత, డిఆర్డిఏ పిడి వి. మురళి, గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు  పి.బి.కె పరిమళ, ,జిల్లా వైద్యానికి శాఖ అధికారి డాక్టర్ కృష్ణారావు, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ సిబ్బంది, టి డి ఏ సిబ్బంది, వెలుగు సిబ్బంది, వైద్యారోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విపత్తులో వీరోచిత సేవలు

## – ఉత్తమ తహసీల్దార్‌గా షేక్ సలీమాకు కలెక్టర్ ప్రశంసా పత్రం



బాపట్ల జిల్లా, అఖండ సూర్య (జనవరి 26) : ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రభుత్వ యంత్రాంగం ఏ విధంగా స్పందించాలో బాపట్ల తహసీల్దార్ షేక్ సలీమా నిరూపించారని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ కొనియాడారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన వేడుకల్లో, మోంధా తుపాన్ విపత్తు సమయంలో అత్యుత్తమ సేవలందించినందుకు గాను ఆమెకు 'ఉత్తమ తహసీల్దార్' ప్రశంసా పత్రాన్ని అందజేశారు. కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ, "మోంధా తుపాన్ జిల్లాను వణికించిన వేళ, సముద్ర తీర ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో తహసీల్దార్ సలీమా కీలక పాత్ర పోషించారు. అర్ధరాత్రి వేళ కూడా క్షేత్రస్థాయిలో ఉండి, అధికార యంత్రాంగాన్ని సమన్వయం చేస్తూ ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా ఆమె చేసిన కృషి అభినందనీయం. ఇలాంటి అంకితభావం కలిగిన అధికారులు ఉన్నప్పుడే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది" అని పేర్కొన్నారు. ప్రశంసా పత్రాన్ని అందుకున్న తహసీల్దార్ షేక్ సలీమా మాట్లాడుతూ; "ఈ పురస్కారం నా బాధ్యతను మరింత పెంచింది. తుపాన్ సమయంలో మా జిల్లా కలెక్టర్ ఇచ్చిన దిశానిర్దేశం, తోటి సిబ్బంది అందించిన సహకారం వల్లే నేను సమర్థవంతంగా విధులు నిర్వహించగలిగాను. ముఖ్యంగా తీర ప్రాంత ప్రజల ప్రాణాలు కాపాడటం నా ప్రథమ కర్తవ్యంగా భావించాను. ఈ గుర్తింపు భవిష్యత్తులో మరిన్ని ప్రజా సేవలు అందించడానికి నాకు స్ఫూర్తినిస్తుంది" అని ఆమె తెలిపారు.

# అందరి సహకారంతోనే బాపట్ల అభివృద్ధి సాధ్యం

## – జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పిలుపు



బాపట్ల జిల్లా, అఖండ సూర్య (జనవరి 26) : జిల్లా ను ప్రగతి పథంలో నడిపించడానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు, అనధికారులందరూ కలసి రావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. స్థానిక కలెక్టరేట్ ఆవరణలోని పోలీస్ కవాతు మైదానంలో 77వ భారత గణతంత్ర దినోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ కు పోలీసులు ఘన స్వాగతం పలికారు. జాతీయ జెండాను కలెక్టర్ ఆవిష్కరించారు. పోలీసుల నుంచి ఆయన గౌరవ వందన స్వీకరించారు. పుష్పాలతో అలంకరించిన ప్రత్యేక వాహనంలో ప్రాంగణమంతా పర్యటిస్తూ పోలీసు కవాతును పరిశీలించారు. తదుపరి ప్రజలకు ఆయన అభివాదం చేశారు. జిల్లా ప్రజలందరికీ కలెక్టర్ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగం చేశారు. పోలీస్ కవాతు మైదానంలో జరిగిన గణతంత్ర వేడుకలు అంబరాన్ని అంటాయి. మైదానంలో త్రివర్ణ పతాకాలు రెపరెపలాడాయి. చిన్నారుల కేరింతలు, కరతాల ధ్వనులతో ప్రాంగణం మార్మోగింది. జిల్లా అభివృద్ధిని చాటి చెప్పేలా శకటాల ప్రదర్శన కనువిందు చేశాయి. దేశభక్తిని మరింత ఇనుమడింప చేస్తూ విద్యార్థుల చేసిన ప్రదర్శనలు కనువిందు చేశాయి. సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలు వేడుకలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వివిధ రంగాలలో అత్యుత్తమ సేవలు అందించిన సంస్థలు, వ్యక్తులు, జిల్లా అధికారులు, ద్వితీయ శ్రేణి అధికారులు, సిబ్బందికి బాపట్ల పురస్కారం, ప్రశంసా పత్రాలతో జిల్లా కలెక్టర్ సత్కరించారు.

ఎందరో మహనీయుల విరోచిత పోరాటాలు, త్యాగాల ఫలితమే లౌకిక ప్రజాస్వామ్య దేశంగా ఏర్పడిందంటూ స్వతంత్ర సమరయోధుల కుటుంబీకులను కలెక్టర్ సన్మానించారు. స్వాతంత్ర సమరయోధుడు తనయుడు పరుచూరి రామకృష్ణ, స్వాతంత్ర సమరయోధుడు యారం అంకయ్య భార్య యారం అన్నమ్మ, యుద్ధములో అమరవీరులైన భట్టిప్రోలు మండలం పల్లెకోన గ్రామానికి చెందిన సైనికుడి తల్లి పురమ మంగమ్మలకు శాలువలు కప్పి, పుష్పమాలలతో  కలెక్టర్ ఘనంగా సన్మానించారు.



జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ రావు, జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ట, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, చీరాల శాసనసభ్యులు ఎం ఎం కొండయ్య, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, జిల్లా అధికారులు, ఆర్ డి ఓ లు, సిబ్బంది, అనధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణలో అంకితభావం

## – ఉత్తమ అధికారిగా బాపట్ల అడిషనల్ ఎస్పీ గోగినేని రామాంజనేయులు



బాపట్ల, అఖండ సూర్య (జనవరి 26) : నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో విశేష ప్రతిభ కనబరిచిన అడిషనల్ ఎస్పీ  గోగినేని రామాంజనేయులు ఉత్తమ అధికారి"గా ఎంపికయ్యారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ బి. ఉ మామహేశ్వర్ చేతుల మీదుగా ఆయన ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. బాపట్ల సబ్ డివిజన్ పరిధిలో గత కొంతకాలంగా డీఎస్పీగా, ప్రస్తుతం అడిషనల్ ఎస్పీగా విధులు నిర్వహిస్తూ, క్షేత్రస్థాయిలో సిబ్బందిని ఎప్పటికప్పుడు సమన్వయం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. నేరాల అదుపునకు పక్కా ప్రణాళికలు రూపొందించడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి క్లిష్టమైన కేసులను ఛేదించడంలో ఆయన చూపిన చొరవను ఉన్నతాధికారులు కొనియాడారు. అటు కఠినమైన విధి నిర్వహణలోనూ, ఇటు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదుల పరిష్కారంలో త్వరితగతిన స్పందించడం ఆయన పనితీరులోని ప్రత్యేకత. విధి నిర్వహణలో అలసత్వం వహించకుండా, సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ వారిలో నూతనోత్తేజం నింపడంలో ఆయన సఫలీకృతులయ్యారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ.. ఈ గుర్తింపు తన బాధ్యతను మరింత పెంచిందని, జిల్లా ఎస్పీ మార్గదర్శకత్వంలో జిల్లాను నేరరహితంగా తీర్చిదిద్దేందుకు మరింత కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆయనకు జిల్లాలోని తోటి పోలీస్ అధికారులు, సిబ్బంది పలువురు ప్రముఖులు అభినందనలు తెలియజేస్తున్నారు.

# రాజ్యాంగం కల్పించిన హక్కులు, విధులే మనకు రక్షణ కవచాలు: జేసీ భావన విశిష్ట



బాపట్ల జిల్లా, అఖండ సూర్య (జనవరి 26) : 77వ గణతంత్ర దినోత్సవం లో భాగంగా సోమవారం స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో జాతీయ జెండాను జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. తొలుత జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ కమిటీ చైర్మన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల సమర్పించి నమస్కరించారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం పోలీస్ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని, ఆరోజు నుండి జనవరి 26న భారతదేశమంతా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నారని ఆమె తెలిపారు. భారతదేశాన్ని హిమాలయాలు ఏ విధంగా కాపాడుతున్నాయో ఆ విధంగా రాజ్యాంగం మన హక్కులను కాపాడుతుందని ఆమె తెలిపారు. రాజ్యాంగం ప్రతి పౌరుడికి ప్రాథమిక హక్కులతో సాధికారత కల్పిస్తుందన్నారు. రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత, అందులో కల్పించిన హక్కులు, విధులు, బాధ్యతల పై ప్రతి ఒక్కరూ తెలుసుకొని పిల్లలకు అవగాహన కల్పించాలని  ఆమె అన్నారు. మనకు స్వాతంత్రం వచ్చిన దగ్గర నుండి దేశం అంచెలంచలుగా అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని ఆమె అన్నారు. భారతదేశం 140 కోట్ల జనాభాతో బలమైన ప్రజాస్వామ్యంతో ముందుకు వెళు తుందని, ప్రతి ఒక్కరూ స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణత్యాగాలను స్మరించుకోవాలన్నారు. ప్రభుత్వ సర్వీసులో పనిచేసే వారందరూ రాష్ట్రానికి, దేశానికి, ప్రజలకు సేవ చేసే విధంగా పనిచేయాలని ఆమె చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు అందుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి డి. గంగాధర్ గౌడ్, బాపట్ల, రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, వివిధ శాఖల అధికారులు, జిల్లా కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, పోలీస్ శాఖ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జ్ఞాన అఖండ సూర్య
మంగళవారం 27 జనవరి 2026

# సంక్షేమ పథకాలతో జిల్లా అభివృద్ధి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్



బాపట్ల జిల్లా, అఖండ సూర్య (జనవరి 26) : జిల్లా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను జిల్లాలో దిగ్విజయంగా అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం స్థానిక పోలీసు పరేడ్ గ్రౌండ్ నందు జిల్లా మహిళాభివృద్ధి శిసు సంక్షేమ శాఖ, వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ ఏపీఎంఐపీ సంయుక్తంగా, మత్స్య శాఖ పశుసంవర్ధక శాఖ సంయుక్తంగా, గ్రామీణ నీటి సరఫరా, రోడ్లు భవనాల శాఖ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ సంయుక్తంగా, గ్రామీణ పేదరిక నిర్మూల సంస్థ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సంయుక్తంగా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆయుష్ శాఖ సంయుక్తంగా, పారిశుద్ధ్య శాఖ (బాపట్ల, చీరాల, రేపల్లె), నైపుణ్య శిక్షణ శాఖ లీడ్ బ్యాంక్ సంయుక్తంగా, రిజిస్ట్రేషన్స్ మరియు స్టాంప్ల శాఖలు స్టాల్స్ ఏర్పాటు చేసినట్టు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ఆయా శాఖలు అమలు చేస్తున్న పథకాలు, చేపడుతున్న అభివృద్ధి పనుల పై ఏర్పాటుచేసిన స్టాల్స్ సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. గణతంత్ర దినోత్సవ వేడుకలకు విచ్చేసిన ప్రజలు, విద్యార్థులు స్టాల్స్ ను ఆసక్తిగా తిలకించడం జరిగింది. ఆయా శాఖలచే ఏర్పాటు చేయబడిన స్టాల్స్ ను జిల్లా కలెక్టర్ తిలకించారు. శాఖలు నిర్వహించే పనులు వారు అందించే పథకాలు, పథకాల లబ్ధిదారుల జీవన ప్రమాణాల పురోగతి, ఆయా స్టాల్స్ లో ఏర్పాటు చేసిన వస్తువులపై సమగ్రంగా విషయాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాగా ప్రదర్శించిన స్టాల్స్ లో మొదటి బహుమతి జిల్లా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ గెలుచుకొనగా, ద్వితీయ తృతీయ బహుమతుల కింద గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సంయుక్తంగా ఏర్పాటు చేసిన స్టాల్ పారిశుద్ధ్య శాఖ ఏర్పాటు చేసిన స్టాల్స్ కు బహుమతి లభించగా సంబందిత అధికారులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ ప్రశంస పత్రాలు, మెమెంటోళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఎంఈజీపి పథకం కింద 30 లక్షలు, పి ఎం ఎఫ్ ఎం ఈ పథకం కింద 20 లక్షలు రుణాల మంజూరు ఉత్తర్వులు లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ అందజేశారు. వారితో పాటు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బి.ఉమామహేశ్వరరావు , జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ట,జిల్లా రెవెన్యూ అధికారి డి.గంగాధర్ గౌడ్ ఆయా శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రవాణా శాఖలో విశేష సేవలు

## ఎంవీఐ బి.వి. రంగారావుకు జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రం



బాపట్ల జిల్లా, అఖండ సూర్య (జనవరి 26) : జిల్లా రవాణా శాఖలో తనదైన ముద్ర వేస్తూ, రహదారి భద్రత నిబంధనల అమలులో అంకితభావం తో పనిచేస్తున్న మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి.వి. రంగారావు ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ చేతుల మీదుగా ఆయన ఈ ప్రశంసా పత్రాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ: జిల్లాలో రవాణా వ్యవస్థను క్రమబద్ధీకరించడం లోనూ, ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చడంలోనూ రవాణా శాఖ అధికారులు కీలక పాత్ర పోషిస్తున్నారు. ముఖ్యంగా బి.వి. రంగారావు నిరంతరం క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తూ, రహదారి ప్రమాదాల నివారణకు కృషి చేయడం అభినందనీయం. విధి నిర్వహణలో నిబద్ధత కలిగిన అధికారులను గుర్తించి గౌరవించడం వల్ల ఇతరుల లో కూడా బాధ్యతాయుతమైన పనితీరు పెరుగుతుంది." అని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి.వి. రంగారావు మాట్లాడుతూ: జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఈ ఉత్తమ సేవా పత్రాన్ని అందుకోవడం చాలా సంతోషంగా ఉంది. ఈ గుర్తింపు నాపై బాధ్యతను మరింత పెంచింది. ఉన్నతాధికారుల మార్గదర్శకత్వంలో జిల్లాలో వాహన చోదకులకు రహదారి నియమ నిబంధనలపై మరింత అవగాహన కల్పిస్తాం. ముఖ్యంగా అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి అంశాలపై కఠినంగా వ్యవహరిస్తూ, ప్రమాద రహిత జిల్లాగా మార్చడమే మా లక్ష్యం. ఈ పురస్కారం రావడానికి సహకరించిన నా తోటి సిబ్బందికి అధికారులకు కృతజ్ఞతలు." అని ఆయన అన్నారు.

# జాతర ఊరేగింపులో భద్రతే ప్రాధాన్యం

## - క్షేత్రస్థాయిలో జిల్లా ఎస్పీ పర్యవేక్షణ



ఏలూరు జిల్లా, అఖండ సూర్య (జనవరి 26) : ఏలూరు పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో వైభవంగా జరుగుతున్న జాతర మహోత్సవాల ముగింపు వేడుకలను పురస్కరించుకొని, జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, స్వయంగా రంగంలోకి దిగారు. సోమవారం జాతరలో అత్యంత కీలకమైన 'కోరల బండి' ఊరేగింపును పురస్కరించుకొని ఆర్.ఆర్.పేట, పవర్ పేట చందన షాపు సెంటర్ వంటి రద్దీ ప్రాంతాలలో ఆయన పర్యటించారు. ?శాంతి భద్రతల పర్యవేక్షణ: ఊరేగింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండటానికి, జనసందోహాన్ని నియంత్రించడానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. భక్తులకు సాధారణ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వాహనాల దారి మళ్లింపు పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు."భక్తుల భద్రతే మన ప్రథమ కర్తవ్యం. సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేసి, జాతర ప్రశాంతంగా ముగిసేలా చూడాలి" అని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ పర్యవేక్షణలో ఎస్పీ తో పాటు ఏలూరు డీఎస్పీ డి. శ్రావణ్ కుమార్, ఎస్ బీ ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు, ఏలూరు 1 టౌన్ ఇన్స్పెక్టర్ సత్య నారాయణ, 2 టౌన్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అనాధ బాలుడిపై కలెక్టర్ 'పితృప్రేమ'

## - డయేరియాతో బాధపడుతున్న దేవాన్స్ ఆరోగ్యంపై ఆరా



విజయనగరం, అఖండ సూర్య (జనవరి 26) : అధికారిక విధుల్లో ఎంత బిజీగా ఉన్నా, మానవత్వాన్ని చాటుకోవడంలో తాను ఎప్పుడూ ముందే ఉంటానని జిల్లా కలెక్టర్ ఎస్. రాం సుందర్ రెడ్డి మరోసారి నిరూపించుకున్నారు. శిశుగృహాలో డయేరియాతో బాధపడుతున్న అనాధ బాలుడు దేవాన్స్ ఆరోగ్యంపై ఆయన ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. గత రెండు రోజులుగా కలెక్టర్ విజయవాడలో ఉన్నప్పటికీ, శిశుగృహాలోని బాలుడి ఆరోగ్యం క్షీణించిందని తెలుసుకున్న ఆయన, అక్కడి నుండే నిరంతరం ఫోన్ ద్వారా వైద్య సేవలను పర్యవేక్షించారు. సోమవారం జిల్లాకు చేరుకున్న వెంటనే కలెక్టర్ దంపతులు నేరుగా శిశుగృహను సందర్శించారు. బాలుడిని దగ్గరకు తీసుకొని, కాసేపు ఆడిపించి అతడిలో ధైర్యాన్ని నింపారు. బాలుడికి నాణ్యమైన మందులు అందజేయాలని, చికిత్సలో ఎలాంటి అలసత్వం వహించకూడదని సిబ్బందిని ఆదేశించారు. పూర్తిస్థాయిలో కోలుకునే వరకు బాలుడిని కంటికి రెప్పలా కాపాడాలని సూచించారు. ఈ బాలుడికి, కలెక్టర్ రాం సుందర్ రెడ్డి కి మధ్య ఒక ప్రత్యేక అనుబంధం ఉంది. ఇటీవల భోగి పండుగ సందర్భంగా శిశుగృహాలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్, ఈ బాలుడికి 'దేవాన్స్' అని నామకరణం చేశారు. నాటి నుండి ఆ బాలుడి యోగక్షేమాలను ఆయన స్వయంగా పర్యవేక్షిస్తుండటం విశేషం.

# ప్రకాశం ప్రగతి పథం.. సంక్షేమమే లక్ష్యం

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. రాజాబాబు



ప్రకాశం జిల్లా, అఖండ సూర్య (జనవరి 26) : ఒంగోలులోని స్థానిక పోలీసు పెరేడ్ మైదానంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగినవి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ గారు మరియు జిల్లా ఎస్పీ హాజరై పోలీసు దళాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం పోలీసు మైదానంలో జిల్లా కలెక్టర్ జాతీయ జెండాను పతాకావిష్కరణ చేసి, ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి ప్రత్యేకంగా అలంకరించిన పెరేడ్ వాహనాన్ని ఎక్కి జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ పోలీసు పెరేడ్ను పరిశీలించారు. పెరేడ్ కమాండర్గా ఆర్ఐ రమణారెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ బలగాలు, హోమ్ గార్డ్స్ ఎన్సీసీ క్యాడెట్లు కలిపి మొత్తం ఆరు ప్లాటూన్లు కవాతు నిర్వహించాయి. జాతీయ సమైక్యతను చాటుతూ, దేశభక్తి ఉప్పొంగేలా వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు కళా బృందాలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎనలేని త్యాగాలు చేసిన స్వాతంత్ర్య సమరయోధులను, భారత రాజ్యాంగ నిర్మాతలను స్మరించుకున్నారు. 1947 ఆగస్టు 15వ తేదీన మన దేశమునకు స్వాతంత్రం వచ్చినది. తర్వాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎందరో మహనీయులు, మేధావులు కృషి చేసి భారత రాజ్యాంగాన్ని రూపొందించారని, 1950 జనవరి 26వ తేది నుండి రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తరువాత భారత దేశం సర్వ సత్తాక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించిందన్నారు. జిల్లా ప్రజలనుద్దేశించి జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిని నివేదించారు. జిల్లాకు చెందిన స్వతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యులను దుశ్శాలువాతో సత్కరించారు. అలాగే జిల్లాలో పోలీస్ శాఖ వివిధ ప్రభుత్వ శాఖలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు సిబ్బందికి జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ వేడుకలలో సంతనూతలపాడు ఎమ్మెల్యే విజయ్ కుమార్, జాయింట్ కలెక్టర్ .ఆర్. గోపాలకృష్ణ, డీ.ఆర్.ఓ .బి చిన్న ఓబులేసు, కందుకూరు సబ్ కలెక్టర్ హిమ వంశీ, ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, దర్శి డిఎస్పీ బి.లక్ష్మీనారాయణ, డీటీసీ డిఎస్పీ గురునాథ్ బాబు, ఏఆర్ డిఎస్పీ కె.శ్రీనివాసరావు, పోలీసులు, ప్రజాప్రతినిధులు పలు శాఖల ఉన్నతాధికారులు, ప్రముఖులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



కర్నూలు, అఖండ సూర్య (జనవరి 26) : 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. కెజిబివి కృష్ణగిరి, అతిన ఇంగ్లీష్ మీడియం స్కూల్, గవర్నమెంట్ గర్ల్ హై స్కూల్, బి క్యాంప్, మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం స్కూల్, విద్య నగర్, కరాటే స్కూల్ చెందిన విద్యార్థిని, విద్యార్థులు చూపరులను ఆకట్టుకునే విధంగా దేశ భక్తి గీతాలు, జానపద గేయాలకు ప్రదర్శనలు నిర్వహించారు. మరి ముఖ్యంగా మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం స్కూల్ , విద్య నగర్ వారు 600 మంది విద్యార్థులతో ప్రదర్శించిన వందేమాతరం నృత్య ప్రదర్శన ప్రత్యేకముగా నిలిచి చూపరులను మరింత ఆకట్టుకున్నాయి... సంబంధిత ప్రదర్శన చేసిన విద్యార్థులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.. అనంతరం ప్రదర్శన నిర్వహించిన విద్యార్థిని, విద్యార్థులకు కలెక్టర్, ఎస్పీ వారి చేతులమీదుగా ప్రోత్సాహక బహుమతులను అందజేశారు.

# బీజేపీ కార్యాలయంలో మువ్వన్నెల రెపరెపలు

## - రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడదాం - మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్



బాపట్ల, అఖండ సూర్య (జనవరి 26) : దేశవ్యాప్తంగా జరుగుతున్న 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు బాపట్ల జిల్లా కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. స్థానిక పటేల్ నగర్ లోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షుడు మామిడి రమేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం, నేషనల్ కౌన్సిల్ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ మాట్లాడుతూ; భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యంత గొప్పదని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని ఆయన కొనియాడారు. రాజ్యాంగం కల్పించిన హక్కులతో పాటు బాధ్యతలను కూడా ప్రతి పౌరుడు గుర్తెరగాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా ఉపాధ్యక్షుడు మామిడి రమేష్ కుమార్ మాట్లాడుతూ, బాపట్ల జిల్లా అభివృద్ధి కోసం బీజేపీ నిరంతరం కృషి చేస్తోందని, ప్రజా సమస్యలపై పోరాటమే లక్ష్యంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు. మాజీ జిల్లా అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యతని అన్నారు. ఈ వేడుకల్లో రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యదర్శి కొక్కిలిగడ్డ శ్రీనివాస రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్ల వెంకటేశ్వర రావు, పట్టణ రూరల్ అధ్యక్షులు బాలనారాయణ, కొండారెడ్డి అనిల్ కుమార్, బుర్లే రత్తయ్య, సత్యనారాయణ , శ్రీహరి (హాస్పిటల్ కమిటీ), ఆవుల వెంకటేశ్వర్లు. విజయ్, మనియాదవ్, మహిళా నేతలు కోమలి, కృష్ణ ప్రియ తదితరులు పాల్గొని భారత్ మాతా కీ జై నినాదాలతో కార్యాలయాన్ని హోరెత్తించారు.

# ఉత్తమ సేవకు ప్రతిభ పురస్కారం



ఎన్టీఆర్ జిల్లా, అఖండ సూర్య (జనవరి 26) : ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలిచే సమాచార పౌర సంబంధాల శాఖలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది అందించిన ఉత్తమ సేవలకుగాను జిల్లా కలెక్టర్ నుండి ప్రశంసా పత్రాలు అందుకున్నారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి గణతంత్ర దినోత్సవ వేడుకలలో సమాచార పౌర సంబంధాధికారి కేవీ. రమణారావు, అదనపు పీఆర్వో కె. రవి, ఏవీ సూపర్వైజర్ వివి. ప్రసాద్, అసిస్టెంట్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ధనుంజయరాజు, టైపిస్ట్ కె. గంగ భవాని లు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు, జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ ల నుండి ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఉత్తమ సేవ పురస్కారాలందుకున్న వారికి సమాచార శాఖ అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

# ప్రత్యేక ఆకర్షణగా పోలీసుల డాగ్ షో



పార్వతీపురం, అఖండ సూర్య (జనవరి 26) : గణతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీసు జాగిలాలు (డాగ్స్) బిందు, లైకా, శాండీ, చార్లీ, జూలీ చేసిన విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

ముందుగా లైకా జాగిలం జిల్లా కలెక్టర్ కు నోటితో పుష్పగుచ్ఛాన్ని అందజేసి, సెల్యూట్ చేయగా, బిందు జాగిలం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డికి పుష్పగుచ్ఛాన్ని నోటితో అందించి సెల్యూట్ చేసింది. అనంతరం బిందు,శాండీ, లైకా, చార్లీ, జూలీ జాగిలాలు చేసిన ప్రదర్శనలు ఆహుతులను ఆద్యంతం అలరించగా, చప్పట్లతో ప్రాంగణం మారుమ్రోగింది. ఈ సందర్భంగా జాగిలాల మాస్టర్ ట్రైనీలకు కలెక్టర్ జ్ఞాపికలను అందజేసి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, అదనపు ఎస్పీ ఎం.వెంకటేశ్వరరావు, ఇతర పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రేమాభిమానాలు, ఆప్యాయతలే నా బలం

## – ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



బాపట్ల జిల్లా, అఖండ సూర్య (జనవరి 26) : పర్చూరు నియోజకవర్గం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పుట్టినరోజును పురస్కరించుకొని నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించిన సేవా కార్యక్రమాలకు ప్రజల నుంచి లభించిన స్పందన నాకు ఎనలేని సంతృప్తిని ఇచ్చింది. ఊరువాడ సంబరాలుగా ఈ కార్యక్రమాలు నిర్వహించి, దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు చేపట్టిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు తెలిపారు. అనాధాశ్రమాలు, వృద్ధాశ్రమాలు, పాఠశాలల్లో అన్నదానం, పుస్తకాల పంపిణీ, వస్త్ర దానం, పండ్ల పంపిణీతో పాటు పలుచోట్ల రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయం. ఈ కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా పాల్గొన్న యువతతో పాటు, ప్రత్యక్షంగా, పరోక్షంగా శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ప్రజల ప్రేమాభిమానాలు, ఆప్యాయతలే తనకు బలమని, ప్రజల సేవే తన జీవిత లక్ష్యమని" ఎమ్మెల్యే ఏలూరి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# పౌరసరఫరాల పంపిణీలో పారదర్శకతకు నిదర్శనం

## – ఉత్తమ డిప్యూటీ తహసీల్దార్‌గా ఫణి కుమార్
## – కలెక్టర్ వి. వినోద్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం ప్రదానం
## – విధి నిర్వహణలో నిబద్ధతను చాటుకున్న అధికారి



బాపట్ల, అఖండ సూర్య (జనవరి 26) : జిల్లాలో ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ నిత్యావసరాలు చేరవేయడంలో అసాధారణ ప్రతిభ కనబరిచిన బాపట్ల సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ ఫణి కుమార్ ని జిల్లా యంత్రాంగం 'ఉత్తమ డిప్యూటీ తహసీల్దార్'గా ఎంపిక చేసింది. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో జరిగిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ వి. వినోద్ కుమార్ చేతుల మీదుగా ఆయన ఈ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ.. "జిల్లాలో పౌరసరఫరాల విభాగం అత్యంత కీలకమైనది. పేదలకు అందించే రేషన్ పంపిణీలో ఎటువంటి అవకతవకలు జరగకుండా, పారదర్శకతను పాటిస్తూ ఫణి కుమార్ చేస్తున్న కృషి అభినందనీయం. క్షేత్రస్థాయిలో వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందిస్తూ, వ్యవస్థను ప్రజలకు చేరువ చేయడంలో ఆయన చూపిన చొరవ ఇతర అధికారులకు ఆదర్శంగా నిలుస్తుంది'' అని కొనియాడారు. పురస్కారం అందుకున్న అనంతరం డిప్యూటీ తహసీల్దార్ ఫణి కుమార్ మాట్లాడుతూ "గణతంత్ర దినోత్సవం వంటి గొప్ప సందర్భంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఈ గౌరవం అందుకోవడం నా జీవితంలో మర్చిపోలేని అనుభూతి. ఈ అవార్డు నాపై బాధ్యతను మరింత పెంచింది. ఉన్నతాధికారుల ప్రోత్సాహం, తోటి సిబ్బంది సహకారం వల్లే నేను సమర్థవంతంగా విధులు నిర్వహించగలుగుతున్నాను. భవిష్యత్తులో కూడా పౌరసరఫరాల శాఖ ద్వారా సామాన్యుడికి మెరుగైన సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తాను" అని ఆయన పేర్కొన్నారు.

# నవ మార్కాపురం జిల్లాలో మిన్నంటిన గణతంత్ర సంబరాలు

## – జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జేసీ పులి శ్రీనివాసులు



మార్కాపురం, అఖండ సూర్య (జనవరి 26) : నూతనంగా ఆవిర్భవించిన మార్కాపురం జిల్లాలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. స్థానిక ఎస్వీకేపీ కళాశాల మైదానంలో నిర్వహించిన ఈ వేడుకల్లో జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు ముఖ్య అతిథిగా విచ్చేసి మువ్వన్నెల పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం డి.ఎస్.పి ఉప్పుటూరి నాగరాజుతో కలిసి పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. పతాకావిష్కరణ అనంతరం జేసీ మాట్లాడుతూ.. జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పనులను వేగవంతం చేసి పశ్చిమ ప్రకాశం ప్రాంతానికి సాగునీరు అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ఏఆర్ఎస్పై సురేష్ నేతృత్వంలో పోలీస్, హోమ్ గార్డ్స్, ఎన్‌సీసీ విభాగాలకు చెందిన 5 ప్లాటూన్లు చేసిన కవాతు క్రమశిక్షణకు అద్దం పట్టింది. శకటాల ప్రదర్శన ప్రభుత్వ పథకాలను చాటిచెప్పే శకటాల ప్రదర్శనలో పంచాయతీ రాజ్ శాఖ ప్రథమ బహుమతి, డ్వామా ద్వితీయ బహుమతి, వ్యవసాయ శాఖ తృతీయ బహుమతి సాధించాయి. ఏపీఎస్ ఆర్టీసీకి కన్సోలేషన్ బహుమతి లభించింది. స్వాతంత్ర సమరయోధులు కైపు వీరారెడ్డి, బెల్లంకొండ వెంకట రంగయ్యల కుటుంబ సభ్యులను జేసీ ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి, ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి (మార్కాపురం), ముత్తుముల అశోక్ రెడ్డి (గిద్దలూరు), ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి (కనిగిరి), టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, డీఎఫ్ఓ అబ్దుల్ రవూఫ్ తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## – పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి



పార్వతీపురం,అఖండ సూర్య (జనవరి 26) : పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. పోలీసు రక్షక దళాలు, సీఆర్పీఎఫ్, ఎన్.సి.సి క్యాడెట్లు, హోమ్ గార్డ్స్ చేసిన విన్యాసాలు, మార్చ్ ఫాస్టు, గౌరవ వందనం తదితర అధికారిక ప్రక్రియల నడుమ గణతంత్ర వేడుకలు ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగాయి. తొలుత వేదికకు చేరుకున్న జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డికి జిల్లా ఎస్.పి ఎస్.వి.మాధవ్ రెడ్డి స్వాగతం పలుకగా, కలెక్టర్ మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. పరేడ్ కమాండర్ ఆధ్వర్యంలోని పోలీసు దళం కలెక్టర్ కు సెల్యూట్ సమర్పించగా, బ్యాండ్ బృందం జాతీయగీతాన్ని ఆలపించింది. పరేడ్ కమాండర్ స్వాగతం మేరకు జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వాహనంలో పరేడ్ మైదానాన్ని సందర్శించి పోలీసు దళాల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం అతిథి సభా వేదిక వద్దకు చేరుకోగా పోలీసు దళాలు కవాతు నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో రెండవ అదనపు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.దామోదరరావు, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎస్.వి. మాధవ్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి,అదనపు ఎస్పీ ఎం.వెంకటేశ్వర రావు, ఏఎస్పీ వి.మనీషా రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, సబ్ కలెక్టర్లు ఆర్.వైశాలి, పవార్ స్వప్నిల్ జగన్నాథ్, ప్రత్యేక ఉప కలెక్టర్ ఎస్.దిలీప్ చక్రవర్తి, డీ.ఆర్.డి.ఏ పథక సంచాలకులు ఎం.సుధారాణి, డీఐపిఆర్ఓ కె.బాలమన్ సింగ్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖాధికారి టి.కనకదుర్గ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్.అన్నపూర్ణ, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె.సాయికృష్ణ చైతన్య, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లాలో మిన్నంటిన గణతంత్ర సంబరాలు

## – జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డా. కృతిక శుక్లా



నరసరావు పేట, అఖండ సూర్య (జనవరి 26) : సోమవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ పరేడ్ గ్రౌండ్స్ వేదికగా జిల్లాలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జెండా వందనంతో గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. పోలీసు, ఎన్సీసీ దళాల గౌరవ వందనం స్వీకరించిన పిదప జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, జిల్లా జాయింట్ కలెక్టర్ సంజనా సిన్హా, ఎస్పీ బి కృష్ణారావు లతో కలిసి ఆహ్వానితులకు అభివాదం తెలుపుతూ ప్రత్యేక వాహనంలో పరేడ్ గ్రౌండ్స్ కలయ తిరిగారు. పరేడ్ గ్రౌండ్స్ పరిశీలన తర్వాత వేదిక మీద నుంచి జిల్లా ప్రగతి నివేదికను రాష్ట్ర ప్రభుత్వం కె.పి.ఐ.ఎస్ అమలులో మన జిల్లా రెండవ ర్యాంకు సాధించడమైనదని, ఈ ఆర్థిక సంవత్సరానికి జిడిపి లక్ష్యం రూ. 53,488 కోట్లు కాగా, మొదటి ఆరు నెలల కాలంలో రూ.19,600 కోట్ల జిడిపిని సాధించడ మైనదని చదివి వినిపించారు. జిల్లా నుంచి స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న పుల్లరి హనుమంతును స్మరించుకుని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌లకు కృతజ్ఞతలు తెలుపుతూ మంత్రి తన ప్రసంగాన్ని ప్రారంభించారు. శాఖల వారీగా అభివృద్ధి – సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. వేడుకలకు హాజరైన వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ ప్రసంగాన్ని ముగించారు. అనంతరం ప్రత్యేకంగా ఆహ్వానించిన స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులు సయ్యద్ జీనత్ బేగం, ఎం వీరమ్మ (వీరమాత), పి సావిత్రి రెడ్డి, డి రామకృష్ణారెడ్డిలను జిల్లా కలెక్టర్ ఆత్మీయంగా పలకరించి సన్మానించారు.

# ప్రజల రక్షణే పోలీసుల ప్రథమ కర్తవ్యం: జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి



భీమవరం, అఖండ సూర్య (జనవరి 26) : భారత 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి , పోలీస్ సంప్రదాయ జాతీయగీతాల ఆలాపన నడుమ జాతీయ జెండాను ఎగురవేసి, గౌరవ వందనం సమర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం, సార్వభౌమాధికారం కోసం మహనీయులు చేసిన త్యాగాలను ఈ సందర్భంగా వారు స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గణతంత్ర దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను గురించి మాట్లాడుతూ. ప్రతి పౌరుడికి స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని ప్రసాదించిన మహోన్నత గ్రంథం మన రాజ్యాంగం. నేడు మనం అనుభవిస్తున్న హక్కుల వెనుక ఎందరో అమరవీరుల త్యాగాలు ఉన్నాయి. పోలీసు శాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ రాజ్యాంగబద్ధంగా, చట్ట పరిధిలో ఉంటూ బాధితులకు సత్వర న్యాయం అందించడమే పరమావధిగా పనిచేయాలన్నారు. గత ఏడాది కాలంగా శాంతిభద్రతల పరిరక్షణలో, కేసుల ఛేదనలో ప్రజా రక్షణలో అసాధారణ ప్రతిభ కనబరిచి ప్రశంసా పత్రాలు సాధించిన జిల్లా పోలీసు అధికారులను సిబ్బందిని జిల్లా ఎస్పి అద్నాన్ నయీం అస్మి, ప్రత్యేకంగా అభినందించినారు. ఈ కార్యక్రమంలో భీమవరం సబ్ డివిజన్ డిఎస్పీ రఘువీర్ విష్ణు, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ కె.వి.వి.ఎన్ సత్యనారాయణ, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ దేశంశెట్టి వెంకటేశ్వరరావు, మహిళా ఆర్మ్డ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ (అడ్మిన్) ఇ.ఇందుమతి, ఆకివీడు సర్కిల్ ఇన్స్పెక్టర్ వి. జగదీశ్వర్ రావు, ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ స్ఫూర్తితో శ్రీవారి సేవలో తరిద్దాం: టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు

## – తిరుమలలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు
## – జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన టీటీడీ చైర్మన్
## – పాల్గొన్న బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి, శాంతారామ్, నరేష్, దర్శన్

తిరుమల, అఖండ సూర్య (జనవరి 26) : ప్రపంచ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు దేశభక్తి చాటుతూ అత్యంత వైభవంగా జరిగాయి. సోమవారం ఉదయం తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు బి.ఆర్. నాయుడు జాతీయ



జెండాను ఆవిష్కరించి, పతాక వందనం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ బి.ఆర్. నాయుడు మాట్లాడుతూ, దేశ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. "అనేకమంది మహానుభావుల త్యాగఫలం మన రాజ్యాంగం. బాధ్యతాయుతమైన పౌరులుగా దేశాభివృద్ధిలో పాలుపంచుకోవడమే కాకుండా, తిరుమల పవిత్రతను కాపాడుతూ భక్తులకు మెరుగైన సేవలు అందించడమే మన లక్ష్యం కావాలి" అని ఆయన పిలుపునిచ్చారు. జెండా ఆవిష్కరణ అనంతరం టీటీడీ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ సిబ్బంది చైర్మన్‌కు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం చైర్మన్ స్వయంగా టీటీడీ ఉద్యోగులకు, సెక్యూరిటీ సిబ్బందికి స్వీట్లు చాక్లెట్లు పంపిణీ చేసి పండుగ సందడిని నింపారు. చైర్మన్ సరళతను చూసి ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి, శాంతారామ్, నరేష్, దర్శన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వీరితో పాటు టీటీడీ ఉన్నతాధికారులు, వివిధ విభాగాల అధిపతులు, పెద్ద సంఖ్యలో సిబ్బంది పాల్గొన్నారు. తిరుమల కొండపై జాతీయ జెండా రెపరెపలాడుతుంటే, భక్తులు కూడా "భారత్ మాతా కీ జై" అంటూ నినదించడం విశేషం.

# అంబరాన్నంటిన "సాంబన్న" సంబురం





బాపట్ల జిల్లా పర్చూరు, అఖండ సూర్య (జనవరి 26) : అభివృద్ధి ప్రదాతగా, యువకులు–పేదల ఆశల ప్రతిరూపంగా నిలిచిన యంగ్ అండ్ డైనమిక్ లీడర్ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు జన్మదినోత్సవ వేడుకలు పర్చూరు నియోజకవర్గం వ్యాప్తంగా అంబరాన్నంటాయి. గణతంత్ర దినోత్సవం రోజునే ఆయన పుట్టినరోజు రావడంతో సంబరాలు మరింత ఘనంగా నిర్వహించగా, ప్రజల అభిమానం ఎల్లలు దాటింది. తెలుగు రాష్ట్రాలతో పాటు ఆస్ట్రేలియా, అమెరికాలలో సాంబన్న బర్త్డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ఆనందాన్ని వ్యక్తం చేశారు. మండల పార్టీ అధ్యక్షులు శంషుద్దీన్, పోద వీరయ్య, తాటి నాగేశ్వరరావు, రంగయ్య చౌదరి, శ్రీహరి, హనుమంతరావుల ఆధ్వర్యంలో మండల కేంద్రాలలో అన్నదాన కార్యక్రమంలో నిర్వహించారు. నియోజకవర్గంలోని ప్రతి ఊరు, వాడలో అభిమానులు అన్నదానం, కేక్ కటింగ్?లు నిర్వహిస్తూ, బాణాసంచా పేల్చి ఆనందాన్ని వ్యక్తం చేశారు. పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా అన్నదాన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టారు. మార్టూరులోని వృద్ధాశ్రమాల్లో అన్నదానం నిర్వహించి దుప్పట్లు పంపిణీ చేయగా, విద్యార్థులకు నోటు పుస్తకాలు అందించి అన్నదానం చేశారు. పర్చూరు మూగ చెవిటి స్కూల్లో విద్యార్థులకు అన్నదానం నోటు పుస్తకాలు అందజేశారు. మార్టూరు, యద్దనపూడి, పర్చూరు చినగంజం, ఇంకొల్లు ,ఇసుక దర్శి, చెరుకూరు, అనంతవరం లలో దేవాలయాలు, చర్చిలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఎమ్మెల్యే ఏలూరి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్థిల్లాలని ఆకాంక్షిస్తూ నియోజకవర్గం వ్యాప్తంగా పలు దేవాలయాల్లో వేద పండితులు గోత్రనామాలతో ప్రత్యేక పూజలు, అన్నదానాలు నిర్వహించారు. అదేవిధంగా ప్రధాన చర్చిలలో పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేయగా, ప్రముఖ మసీదుల్లోనూ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని దువాలు నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. మతాలకు అతీతంగా ప్రజలందరి మన్ననలు పొందిన నాయకుడిగా ఏలూరి మరోసారి గుర్తింపు పొందారు.

సేవా కార్యక్రమాల్లో యువత చురుకైన పాత్ర

గణతంత్ర దినోత్సవం రోజునే అభిమాన నాయకుడి పుట్టినరోజు కావడంతో యువత ఉత్సాహంగా సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. క్యాంపు కార్యాలయం, సంతరావూరులు తదితర ప్రాంతాల్లో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాలకు భారీ స్పందన లభించింది.అదేవిధంగా పర్చూరు, కారంచేడు, ఇంకొల్లు, చిన్నగంజాం, మార్టూరు, యద్దనపూడి మండల కేంద్రాల్లో భారీగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. వేలాదిమంది పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించగా, ప్రతిచోట పుట్టినరోజు వేడుకలు జరపడం అభిమానులకు మరింత ఉత్సాహాన్నిచ్చింది. ఈ జన్మదినోత్సవ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా చిన్న గంజాం సముద్ర తీర ప్రాంతంలో వినూత్న కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి నక్కల రాఘవ, కొండ్రగుంట శ్రీహరి ఆధ్వర్యంలో సుమారు 50 పడవలపై నాయకులు, కార్యకర్తలు పాల్గొని, అభిమాన నాయకుడు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చిత్రపటాలు, జెండాలతో సముద్రంలోనే వేడుకలు నిర్వహించారు. అలల మధ్య జెండాలు ఎగురవేస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం అందరి దృష్టిని ఆకర్షించింది.సోషల్ మీడియా వేదికగా పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు, నేతలు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఎమ్మెల్యే ఏలూరికి ఫోన్లో జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవలో నిరంతరం చూపిస్తున్న నిష్ట , నాయకత్వ గుణాలు ప్రేరణగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఈ శుభదినం మీకు ఆనందాన్ని ఉత్తమ ఆరోగ్యాన్ని దీర్ఘాయుష్యును మరింత విజయాలను తీసుకురావాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు. మీ జీవన ప్రయాణం సంతోషకరంగా సాగాలని మీకు చిరస్మరణీయమైన అనుభూతులు అందించాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు పేర్కొంటూ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రాష్ట్ర మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు,అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, బీసీ జనార్ధన్ రెడ్డి, అనిత , కోలుసు పార్థసారథి, డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి, అలాగే ఎమ్మెల్యేలు ఎమ్మెల్యే ఏలూరికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలతో మమేకమై, సేవే ధ్యేయంగా పనిచేస్తున్న నాయకుడిగా ఆయనపై ప్రశంసలు కురిపించారు. సేవ, అభివృద్ధి, సంక్షేమాన్ని ఏకకాలంలో ముందుకు తీసుకెళ్తూ పర్చూరు నియోజకవర్గ ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు జన్మదినోత్సవం... ప్రజాభిమానం ఏ స్థాయిలో ఉందో మరోసారి చాటిచెప్పింది.

# మహనీయుల త్యాగాలు మరువలేనిది.. కాంగ్రెస్ పార్టీ నాయకులు



చిలకలూరిపేట, అఖండ సూర్య (జనవరి 26) : భారతదేశాన్ని త్యాగధనులు మహనీయులు రాజ్యాంగ నిర్మాతలు విశిష్టమైన గణతంత్ర రాజ్యాంగ తీర్చిదిద్దితే ప్రస్తుత భారతీయ జనతా పార్టీ పాలకులు,రణ తంత్రం గా,రుణ యంత్రం గా మార్చి దేశాన్ని దేశ ప్రజలను అప్పుల ఊబిలో కూరుకు పోయేలా చేశారని రాష్ట్ర కాంగ్రెస్ మాజీ కార్యదర్శి గోవిందు శంకర శ్రీనివాసన్ అన్నారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మొండితోక ప్రసన్న అధ్యక్షతన జరిగిన గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండాను రాష్ట్ర కాంగ్రెస్ మాజీ కార్యదర్శి గోవిందు శంకర శ్రీనివాస్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బేతంచెర్ల రామకోటేశ్వరరావు ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ రావి సాంబశివరావు లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శంకర్ శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశానికి కన్న తల్లిలా స్వతంత్రం తీసుకువచ్చి కన్నబిడ్డలా లాలించి ఆలించి పాలించిందని అన్నారు. డాక్టర్ రావి సాంబశివరావు మాట్లాడుతూ పాలకులు ఈ 77 సంవత్సరాల్లో అనేక సంస్కరణలు ప్రవేశపెట్టినప్పటికీ విద్యా వైద్యం పేదవాడికి అందని ద్రాక్ష లాగే ఉందని ప్రస్తుత పాలకులు విద్యా వైద్యాన్ని పేద ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే నిజమైన ప్రజాపాలన అని అన్నారు. ఈ కార్యక్రమంలో మరో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం. రాధాకృష్ణ మాట్లాడుతూ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ తన పాలనా కాలంలో గణతంత్రాన్ని ప్రజాయంత్రంగా తీర్చిదిద్దితే ప్రస్తుత బీజేపీ పాలకులు రణ తంత్రంగా రుణ యంత్రంగా మార్చారని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో దేశ ఆర్థిక పరిస్థితి ఒప్పుల కొప్పు వయ్యారి భామ లా ఉంటే బిజెపి పాలనలో అప్పుల కుప్ప అయ్యో రామా అనే చందంగా దిగజారిపోయిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యువత జాతీయ నాయకుల స్ఫూర్తితో ముందుకెళ్లాలి.బిజెపి నాయకులు



చిలకలూరిపేట, అఖండ సూర్య (జనవరి 26) : రాజ్యాంగం వల్ల భారతదేశం సర్వసత్తాక, సార్వభౌమ, ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా అవతరించింది. సామాన్యుడికి సైతం సమాన హక్కులు లభిస్తున్నాయని, ఆ రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాల్సిన బాధ్యత యువతపై ఉందని బిజెపి నాయకులు పేర్కొన్నారు. ఎన్నార్టీ సెంటర్లోని గల అటల్ బిహారీ వాజే పేయి విగ్రహం వద్ద ఉన్న జాతీయ జెండాను నాయకులకు ఎగురవేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు బిజెపి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశించే సామాజిక మార్పు, పారదర్శక రాజకీయాల కోసమే నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల శివ నాగేశ్వరరావు, పల్నాడు జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు నెల్లూరి ఈశ్వర్ రంజిత్, జిల్లా కార్యవర్గ సభ్యులు వరికూటి నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు కోటా పవన్ కుమార్ గాంధీ, పట్టణ ప్రధాన కార్యదర్శి సింగిరేసు పోలయ్య, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పులిగుజ్జు మహేష్, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ వంశీ, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ సుభాని, పట్టణ మీడియా ఇంచార్జ్ రావికింది రామకృష్ణ, బీజేవైఎం నాయకులు తెల్లబాటి మనోహర్పట్టణ కార్యదర్శి గుమ్మ బాలకృష్ణ, రాయుడు, బిజెపి సీనియర్ నాయకులు ఉప్పాల భాస్కరరావు కస్తూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి పథంలో ప్రకాశం: అభివృద్ధి లక్ష్యాలను వివరించిన కలెక్టర్ రాజాబాబు

ప్రకాశం జిల్లా, అఖండ సూర్య (జనవరి 26) : 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని సోమవారం ఉదయం ఒంగోలు కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ తో కలసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కలెక్టరేట్ లో నూతనంగా ఏర్పాటుచేసిన నాలుగు సింహాల స్థూపాన్ని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజాబాబు, జాయింట్ కలెక్టర్ తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 76 సంవత్సరాలు పూర్తి చేసుకొని నేడు 77వ గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా కలెక్టరేట్ సిబ్బందికి, ఇతర శాఖల సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేస్తున్నానన్నారు. ఎందరో త్యాగధనులు, అమర వీరుల త్యాగం వలన మన దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మనకు మనం గొప్ప రాజ్యాంగాన్ని రచించుకుని ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా అత్యున్నతమైన రాజ్యాంగంగా, పెద్ద రాజ్యాంగంగా ఏర్పాటుచేసుకుని ఈ రోజు ప్రపంచ పటంలో అత్యున్నతమైన స్థానంలో ఉన్నామన్నారు. 2047 విజన్ తో భారత దేశం ముందుకు పోతున్నదని, ఆ విజన్ లో మనం ప్రపంచంలో మొదటి స్థానంలో నిలవాలన్న లక్ష్య సాధనలో దేశ ప్రధాని రాష్ట్ర ముఖ్యమంత్రి ముందుకు పోతున్నారన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా జిల్లా యంత్రాంగం ముందుకు పోవాల్సిన అవసరం ఉందన్నారు. జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ మాట్లాడుతూ, ఈ రోజు 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెల్పుతూ, మన రాజ్యాంగాన్ని అమలు చేసుకుని నేటికి 76 సంవత్సరాలు పూర్తీ చేసుకుని, 77 సంవత్సరంలోని అడుగుపెట్టామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా



వెంకటేశ్వర రావు, సిపి సుధాకర్ రెడ్డి, జిల్లా విద్యా శాఖాధికారి రేణుక, జిల్లా పౌర సరఫరా అధికారి పద్మశ్రీ కలెక్టరేట్ సిబ్బంది, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలో 20 మంది నాయకులు చేరిక



చిలకలూరిపేట, అఖండ సూర్య (జనవరి 26) : పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల శివ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా అధ్యక్షులు ఏలూరు శశి కుమార్ సారధ్యంలో నరసరావుపేట జిల్లా కార్యాలయంలో చిలకలూరిపేట పట్టణ ము నుండి సుమారు 20 మంది బొచ్చు చరణ్ నాయకత్వంలో బిజెపిలో చేరడం జరిగింది. జిల్లా అధ్యక్షులు బిజెపి కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు జన్నభట్ల ఆదిత్య, ఘంటా విజయ్ భాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు ఆదిలక్ష్మి చిలకలూరిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు వరికూటి నాగేశ్వరరావు బీజేవైఎం ఎం. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పుల్లుగుజ్జు మహేష్ చిలకలూరిపేట పట్టణ ఉపాధ్యక్షులు కోట చంద్ర నాయుడు, పట్టణ అధ్యక్షులు తెల్లబాటి మనోహర్, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ వంకాయలపాటి వంశీ, పట్టణ మాజీ అధ్యక్షులు దడబడ పుల్లయ్య, బిజెపి నాయకులు కోమటి వాసు, మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ మహబూబ్ సుభాని, పట్టణ కార్యదర్శి గుమ్మా బాలకృష్ణ,తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ ఖోఖో వేదికపై బాపట్ల సత్తా చాటాలి: ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు

## - రికా వ్యాలీ సహకారంతో క్రీడాకారులకు కిట్లు పంపిణీ
## - బాపట్లను క్రీడల హబ్‌గా మారుస్తామన్న ఎమ్మెల్యే

బాపట్ల, అఖండ సూర్య (జనవరి 26) : బాపట్ల నియోజకవర్గ క్రీడాకారులు జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటి, బాపట్ల ఖ్యాతిని హిమాలయాలంత ఎత్తుకు తీసుకెళ్లాలని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పిలుపునిచ్చారు. బెంగళూరులో జనవరి 31 నుండి ఫిబ్రవరి 3 వరకు నిర్వహించనున్న సీనియర్ నేషనల్ ఖోఖో ఛాంపియన్



షిప్ పోటీలకు ఎంపికైన బాపట్ల నియోజకవర్గ బాలుర, బాలికల జట్లకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే రికా వ్యాలీ సంస్థ సౌజన్యంతో క్రీడాకారులకు జెర్సీలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడాకారులకు కావాల్సిన క్రీడా సామాగ్రిని అందించడంలో రికా వ్యాలీ డైరెక్టర్, బాపట్ల నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు నిజాం చేస్తున్న కృషిని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు విద్యార్థుల మానసిక, శారీరక ఎదుగుదలకు తోడ్పడతాయని, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికి తీయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. క్రీడాకారులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా, వారికి కావాల్సిన క్రీడా మైదానాలు మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మీరు ఆడేది కేవలం ఒక ఆట కాదు.. మన బాపట్ల నియోజకవర్గ ఆశయం. బెంగళూరు మైదానంలో పట్టుదలతో ఆడి విజేతలుగా తిరిగి రావాలి" అని క్రీడాకారులను ఉత్సాహపరిచారు. రికా వ్యాలీ డైరెక్టర్ నిజాం మాట్లాడుతూ, ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు ప్రేరణతో తమ సంస్థ క్రీడాకారులకు అవసరమైన తోడ్పాటును అందిస్తోందని, భవిష్యత్తులో కూడా క్రీడలకు తమ వంతు సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులతో పాటు, కోచ్?లు, వ్యాయామ ఉపాధ్యాయులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మహనీయుల త్యాగాలే మనకు స్ఫూర్తి
# నగర కమీషనర్ కె. మయూర్ అశోక్



గుంటూరు, అఖండ సూర్య (జనవరి 26) : స్వాతంత్ర సంగ్రామంలో ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, రాజ్యాంగం కల్పించిన హక్కులతో పాటు బాధ్యతలను ప్రతి ఒక్కరూ గుర్తించాలని గుంటూరు నగర కమీషనర్ కె. మయూర్ అశోక్ పేర్కొన్నారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం ఉదయం గుంటూరు నగర పాలక సంస్థ కార్యాలయ ప్రాంగణంలో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రపంచంలోనే అతిపెద్ద మరియు అత్యుత్తమ రాజ్యాంగాన్ని మన దేశం కలిగి ఉందని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందించిన ఆ స్ఫూర్తితోనే ప్రజలకు పారదర్శకమైన సేవలు అందిస్తున్నామని కమీషనర్ తెలిపారు. గుంటూరు నగర ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ ప్రథమ ప్రాధాన్యత అని ఆయన స్పష్టం చేశారు. తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, మెరుగైన రహదారులు పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వెల్లడించారు. నగరాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో నింపేందుకు చేపడుతున్న అభివృద్ధి పనుల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తున్న కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది పారిశుధ్య కార్మికులను కమీషనర్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్, డిప్యూటీ కమీషనర్లు, సిటీ ప్లానర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, వివిధ విభాగాల అధిపతులు కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు. వేడుకల అనంతరం కమీషనర్ సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

# రాజ్యాంగ స్ఫూర్తితోనే అభివృద్ధి సాధ్యం: చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య

- చీరాల టీడీపీ కార్యాలయంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే మాలకొండయ్య
- నవ్యాంధ్ర నిర్మాణానికి, బాపట్ల అభివృద్ధికి కంకణబద్ధులం కావాలి: ఎమ్మెల్యే పిలుపు



బాపట్ల జిల్లా చీరాల, అఖండ సూర్య (జనవరి 26) : భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాల కొండయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్క రించి, త్రివర్ణ పతాకానికి గౌరవ వంద నం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలకొండయ్య మాట్లాడు తూ, ప్రపం చంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం కలిగిన మన దేశంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాలు ప్రతి పౌరుడికి అం దాలని ఆకాంక్షించారు. "రాజ్యాంగం కల్పించిన సమాన హక్కులు, స్వేచ్ఛే మన ప్రజాస్వామ్యానికి పునాది. ఆ స్ఫూర్తికి విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలి" అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, అందులో భాగంగా చీరాల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు. యువత రాజ్యాంగంపై అవగాహన పెంచుకుని, దేశాభివృద్ధిలో చురుకైన పాత్ర పోషించాలి. విద్య, వైద్యం మౌలిక సదుపాయాల కల్పన ద్వారా ప్రతి పేదవాడికి ప్రభుత్వ ఫలాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, తెలుగు యువత నాయకులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మట్టి కుస్తీలో 'ఆంధ్ర కేసరి'గా అల్లు శ్రీలత

- చిలకలూరిపేటలో ముగిసిన రాష్ట్ర స్థాయి పోటీలు: విజేతలకు బహుమతుల ప్రదానం
- ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ కరీముల్లా



పల్నాడు జిల్లా, అఖండ సూర్య (జనవరి 26) : చిలకలూరిపేట పట్టణంలోని పాత మార్కెట్ యార్డ్ వేదికగా రెండు రోజుల పాటు జరిగిన రాష్ట్ర స్థాయి మట్టి కుస్తీ పోటీలు సోమవారం ఘనంగా ముగిశాయి. వీరాంజనేయ మల్లయుద్ధ వ్యాయామ శాల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలలో రాష్ట్రవ్యాప్తంగా వందలాది మంది పహిల్వాన్లు తమ సత్తా చాటారు. జాతీయ స్థాయికి వెళ్లే సత్తా మన పహిల్వాన్లది. ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ, చిలకలూరిపేట మట్టి కుస్తీ పోటీలకు పెట్టింది పేరని కొనియాడారు. ఇక్కడ శిక్షణ పొందే పహిల్వాన్లు జాతీయ స్థాయిలో రాణించగలరని, వారికి సరైన ఆదరణ, శిక్షణ అవసరమని పేర్కొన్నారు. మహిళలు కుస్తీ వంటి క్రీడల్లో బంగారు పతకాలు సాధించడం గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు. హెవీ వెయిట్ విభాగంలో బంగారు పతకం సాధించిన విశాఖపట్నం పహిల్వాన్ అల్లు శ్రీలతకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపి బహుమతి అందజేశారు. ఈ పోటీల విజయవంతానికి కృషి చేసిన రాష్ట్ర ఛాంపియన్ పహిల్వాన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్కే కరీముల్లాను వ్యాయామ శాల కమిటీ అధ్యక్షులు పెరుబోయిన వెంకటేశ్వర్లు ఘనంగా సత్కరించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారు త్వరలో జరగబోయే జాతీయ స్థాయి మట్టి కుస్తీ పోటీలలో ఆంధ్రప్రదేశ్ తరపున ప్రాతినిధ్యం వహిస్తారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియా రెస్లింగ్ అసోసియేషన్ ప్రతినిధులు సంతోష్, పాండురంగారావు, పి. శ్రీనివాసరావు, సీనియర్ పహిల్వాన్లు అధిక సంఖ్యలో క్రీడా అభిమానులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ విలువలే దేశానికి రక్ష: జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు

తిరుపతి, అఖండ సూర్య (జనవరి 26) : స్థానిక కలెక్టరేట్ ఆవరణలో సోమవారం ఉదయం 77 వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి జి నరసింహులు తో కలిసి జెండావిష్కరణ చేసిన జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు, ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం మన దేశానికి దిశానిర్దేశక దీపమని, స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం అనే విలువలే గణతంత్ర భారతానికి పునాదులని జాయింట్ కలెక్టర్ అన్నారు. కలెక్టరేట్ సిబ్బందికి, విద్యార్థిని విద్యార్థులకు విచ్చేసిన అందరికీ 77 వ భారత గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం త్రివర్ణంలోని ముఖ్యాంశాలను విద్యార్థిని విద్యార్థులకు తెలియపరిచాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉన్నదని తెలిపారు. "1950 జనవరి 26న అమల్లోకి వచ్చిన భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి హక్కులతో పాటు బాధ్యతలను కూడా కల్పించిందని రాజ్యాంగ విలువలను ఆచరణలో పెట్టినప్పుడే గణతంత్ర దినోత్సవానికి నిజమైన అర్థం అని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ప్రతి పౌరుడు చట్టాల పట్ల గౌరవం కలిగి ఉండాలని, సామాజిక సమానత్వం, లింగ సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత దేశ భవిష్యత్తుకు పునాది అన్నారు. విద్య, క్రమశిక్షణ, సేవాభావంతో ముందుకు సాగాలన్నారు. సూచించారు. స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణ, సామాజిక బాధ్యతల విషయంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని జాయింట్ కలెక్టర్ తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు మాట్లాడుతూ కలెక్టరేట్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి, విద్యార్థిని విద్యార్థులకు పతాకావిష్కరణకు వచ్చినటువంటి అందరికీ 77 వ భారత గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ స్పెషల్ కలెక్టర్లు, సుధారాణి, రోజ్ మాండ్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ భరత్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి ప్రసాద్ రావు, ల్యాండ్ సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ అరుణ్ కుమార్, డిఈవో కుమార్, జిల్లా అధికారులు,కలెక్టరేట్ ఏవో రామాంజనేయులు నాయక్ కలెక్టరేట్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలు పణంగా పెట్టవద్దు.. నిబంధనలు పాటించండి: బాపట్ల సిఐ ఆర్. రాంబాబు


- గడియార స్తంభం సెంటర్ వద్ద వాహనాల తనిఖీ
- రికార్డులు సరిగా లేని వాహనాల సీజ్.. భారీగా జరిమానాలు
- ఎస్పీ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా 'రోడ్ సేఫ్టీ' డ్రైవ్




బాపట్ల, అఖండ సూర్య (జనవరి 26) : రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా బాపట్ల జిల్లా పోలీస్ యంత్రాంగం నిఘా పెంచింది. జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు, పట్టణ సిఐ ఆర్. రాంబాబు నేతృత్వంలో సోమవారం పట్టణంలోని గడియార స్తంభం సెంటర్ వద్ద వాహనాల తనిఖీలు ముమ్మరంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సుమన్ తన సిబ్బందితో కలిసి వాహనదారుల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీల సందర్భంగా సిఐ రాంబాబు మాట్లాడుతూ "ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ విధిగా ఐఎస్ఐ మార్కు ఉన్న హెల్మెట్ ధరించాలి. ప్రమాదం జరిగినప్పుడు ప్రాణాపాయం నుండి కాపాడేది కేవలం హెల్మెట్ మాత్రమేనని గుర్తించాలి" అని ఆయన హితవు పలికారు. వాహనానికి సంబంధించిన ఆర్సీ, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్ డ్రైవింగ్ లైసెన్స్ లేని వాహనదారులపై కేసులు నమోదు చేశారు. రికార్డులు సరిగా లేని పలు వాహనాలను స్టేషన్‌కు తరలించారు. నెంబర్ ప్లేట్లు సరిగా లేని, వికృతంగా ఉన్న వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించామని, అటువంటి వారిపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు. పట్టణ ప్రాంతాల్లో పరిమితికి మించి వేగంగా వాహనాలు నడిపే యువతపై పోలీసులు నిఘా ఉంచారు. ముఖ్యంగా 'ట్రిపుల్ రైడింగ్' చేసే వారిని గుర్తించి భారీగా చలానాలు విధించడం పోలీసుల ఉద్దేశం కాదని, ప్రతి పౌరుడు క్షేమంగా తన ఇంటికి చేరుకోవాలన్నదే తమ తపన అని ఎస్ఐ సుమన్ పేర్కొన్నారు. వాహనదారులు పోలీసుల తనిఖీలకు సహకరించాలని, చట్టాన్ని గౌరవించాలని కోరారు. రాబోయే రోజుల్లో ఈ తనిఖీలను మరింత ముమ్మరం చేస్తామని, నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి వారైనా వదిలేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, హోంగార్డులు ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

# అమర్ బాబు త్యాగం వెలకట్టలేనిది: మంత్రి నాదెండ్ల మనోహర్

- బ్రెయిన్ డెడ్ విద్యార్థి అవయవ దానంతో ఐదుగురికి పునర్జన్మ
- కుటుంబ సభ్యులను అభినందించిన పౌరసరఫరాల శాఖ మంత్రి



అమరావతి, అఖండ సూర్య (జనవరి 26) : తెనాలి నియోజకవర్గం పినపాడు గ్రామానికి చెందిన ఇంజినీరింగ్ విద్యార్థి అమర్ బాబు అకాల మృతి చెందడం పట్ల రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విధి వంచించి బ్రెయిన్ డెడ్ రూపంలో మరణం సంభవించినా, ఆ యువకుడి కుటుంబం తీసుకున్న నిర్ణయం ఐదుగురి ప్రాణాలను కాపాడిందని మంత్రి కొనియాడారు. అమర్ బాబు మరణంతో ఆ కుటుంబం మొత్తం శోకసంద్రంలో మునిగిపోయిందని అటువంటి క్లిష్ట సమయంలోనూ సామాజిక బాధ్యతతో అవయవ దానానికి ముందుకు రావడం గొప్ప విషయమని మంత్రి అన్నారు. "ఒక బిడ్డను కోల్పోయిన బాధ వర్ణనాతీతం, కానీ తమ బిడ్డ అవయవాల ద్వారా మరొక ఐదుగురిలో ప్రాణం పోయాలని నిర్ణయించుకోవడం సాహసోపేతం. అమర్ బాబు కుటుంబం తీసుకున్న ఈ నిర్ణయం సమాజానికి దిక్సూచిగా నిలుస్తుంది" అని నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. అవయవ దానం ప్రాముఖ్యతను వివరిస్తూ, అమర్ బాబు భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన దానం చేసిన ఐదు అవయవాల ద్వారా ఐదుగురు వ్యక్తుల రూపంలో సజీవంగానే ఉంటారని మంత్రి భావోద్వేగానికి లోనయ్యారు. బాధితులకు కొత్త జీవితాన్ని ప్రసాదించిన అమర్ బాబు పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఈ విపత్కర సమయంలో అమర్ బాబు తండ్రి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మంత్రి, వారికి ప్రభుత్వం తరపున అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. యువత ఇలాంటి సేవా దృక్పథాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని, అవయువ దానంపై సమాజంలో మరింత అవగాహన పెరగాలని ఆయన పిలుపునిచ్చారు.




Printed by Published by VANGAPATI SUREKHA on behalf of VANGAPATI SUREKHA, printed at and published at 9-2-11, K V B MANSION HOUSE, 3RD FLOOR, BAPATLA VARI VEEDHI editor SIVAIAH VANGAPATI. CELL : 98491 37981, Mail id : shivavangapati981@gmail.com BAPATLA-522101, ANDHRA PRADESH.